ఈనాడు
విశాఖపట్నం
సిటీ సోమవారం 28 ఆగస్టు 2017 16 పేజీలు



ప్రమాదాలపై అవగాహన

రహదారి ప్రమాదాలు ఎలా చోటుచేసుకుంటాయో, నిర్లక్ష్యం మనల్ని ఎలా బలి తీసుకుంటుందో తెలియజేసేలా బీచ్ రోడ్డులో ఆదివారం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ఆలోచన రేకెత్తించాయి.

ద్విచక్ర వాహన ప్రమాద సంఘటన తెలిపేలా..

16లో



2లో



3లో



ఏలేరుతో పాటు, రైవాడ, తాటిపూడి, ముడసర్లోవలో నీటి మట్టాలు ప్రమాదకరస్థాయిలోకి పడిపోతున్నాయి. ఈ నెలాఖరు వరకు మాత్రమే సరిపడా నీటి నిల్వలున్నాయి. వనరులున్న ప్రాంతాల్లో వర్షాలు కురవకపోవడంపై అధికారులు ఆందోళన చెందుతున్నారు.

11లో

బలితెగింపు



ఇటీవల కాలంలో వరుసగా సంభవిస్తున్న అత్యంత దారుణమైన హత్యోదంతాలు నగరవాసుల భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పోలీసులంటే ఏమాత్రం భయం లేకుండా పలువురు దారుణాలకు బరితెగిస్తున్నారు. ఒక సంఘటనను మరచిపోయే లోపే అంతకు మించిన కిరాతక సంఘటనలు చోటుచేసుకుంటుండడంతో నగరంలో పోలీసు వ్యవస్థ సమర్థతపై నీలినీడలు అలముకుంటున్నాయి. మద్రిపాలెంలో ఈనెల 25వ తేదీ అర్ధరాత్రి అల్లరిమూకలు మద్యం మత్తులో కత్తులతో సాగించిన బీభత్సం నగరంలో పెచ్చరిల్లుతున్న దుందుడుకు స్వభావాన్ని, పెరుగుతున్న నేర మనస్తత్వాన్ని సూచిస్తోంది. నిందితుల్లో చట్టం, పోలీసులు, కేసులు...వంటి విషయాల్లో భయం లేకుండా పోతోందని మనస్తత్వ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

నగరంలో పెరుగుతున్న నేర సంఘటనలు
అల్లరిమూకలకు చట్టంపై కానరాని భయం


ఈనాడు, విశాఖపట్నం

నగరం నేరాలతో అట్టుడికిపోతోంది. ఓ పక్క హత్యలు, మరోపక్క దొంగతనాలు, ఇంకోపక్క ప్రేమ ముసుగులో సాగుతున్న దురాగతాలు భయాన్ని రేకెత్తిస్తున్నాయి. విశాఖకి శాంతికాముక నగరంగా పేరు. రాష్ట్రంలోని ఇతర నగరాలతో పోల్చుకున్నా, ఇతర జిల్లాలతో పోల్చినా నేరాల తీవ్రత గతంలో తక్కువే. ఇటీవలి కాలంలో నగర ప్రతిష్ఠకు మాయని మచ్చగా నిలిచేలా పలు సంఘటనలు జరుగుతుండడం నగర పౌరుల్ని తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. ముఖ్యంగా హత్యల సంస్కృతి పెరుగుతోంది. పోలీసు రికార్డుల ప్రకారం నగరంలో నిత్యం ఎక్కడో ఒకచోట వివాదాలు జరుగుతుండడం, ఘర్షణలు పడుతుండడం సహజంగా జరిగేదే. ఆమేరకు నగర పరిధిలోని 23 పోలీసు స్టేషన్లలో ఏదోఒకచోట ఒకట్రెండు కేసులు నమోదవుతూనే ఉంటాయి. అవి ఘర్షణ స్థాయిలోనే ముగిసిపోతే పెద్దగా పట్టించుకోనక్కరలేదు. ఆయా ఘర్షణలు ఇటీవలి కాలంలో హత్యలకు దారితీస్తున్నాయి. ఘర్షణ పడ్డ ఇరు వర్గాలు ఏకంగా ఒకర్నొకరు అంతమొందించాలన్న తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటుండడం, పగలు, ప్రతీకారాలతో రగిలిపోతుండడం, కక్షలు కార్పణ్యాలతో ఉడికిపోతుండడంతో నగర శాంతిభద్రతల్ని ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి.

11-7-2017

అడవివరం-పైనాపిల్ కాలనీ మధ్యభాగంలో ఉన్న దారపాలెంలో జె.సత్యనారాయణ అనే ఉపాధ్యాయుడి ఇంట్లోకి రాత్రి 7.30 గంటల తరువాత కొందరు దొంగలు చొరబడ్డారు. సత్యనారాయణ భార్య లక్ష్మి, వారి కూతురు ఒంటిపై ఉన్న నగలన్నింటినీ దోచుకున్నారు. ఇవ్వకపోతే చంపేస్తామని బెదరించడంతో వారు మరో ప్రత్యామ్నాయం లేక ఆభరణాలన్నింటినీ ఇచ్చేయాల్సి వచ్చింది. ఈ సంఘటనలో ఏకంగా 25 తులాల బంగారు ఆభరణాలను దోచేశారు. ఈ కేసు దర్యాప్తులో పోలీసులు ఎలాంటి పురోగతీ సాధించలేదు.

17-7-2017



బీచ్‌రోడ్డుకు ఆనుకుని ఉన్న సీసర్ఫ్ అపార్ట్‌మెంట్లో విక్రమ్ ధమీజా ఇంట్లో దొంగతనం చేయడానికి అపార్ట్‌మెంట్ మేనేజర్ సాయంతో కొందరు దుండగులు మధ్యాహ్నం సమయంలో బరితెగించారు. ఆరో అంతస్తులో ఉన్న విక్రమ్‌ధమీజా ఇంటికి నిందితులు తాపీగా వెళ్లి చోరీకి ప్రయత్నించారు. వారిని ప్రతిఘటించడంతో ధమీజాను కిరాతకంగా పొడిచేశారు. పారిపోబోయిన డ్రైవర్‌ను కూడా పొడిచేశారు. ధమీజా ఫ్లాట్లోనూ, అపార్ట్‌మెంట్లోనూ నిఘా కెమెరాలుండడంతో నిందితుల్ని వెంటనే పట్టుకోగలిగారు. సంఘటనలో కత్తిపోట్లకు గురైన విక్రమ్ ధమీజా మృత్యువాతపడ్డారు.

మౌలిక వసతులు ఘోరం

నగరంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను గమనించి 11 రహదారి భద్రత వాహనాలు, 4 గెట్ అవే వాహనాలను ప్రభుత్వం కేటాయించింది. ట్రాఫిక్ పోలీసులు దివీస్ సంస్థ సహకారంతో 50 అధునాతన ట్రాఫిక్ వాహనాల్ని సమకూర్చుకున్నారు. వీటికి జీపీఎస్ కూడా ఉండడంతో ఏక్షణంలో పోలీసులు ఎక్కడెక్కడ తిరుగుతున్నారన్న సమాచారం అధికారులకు తెలుస్తుంటుంది. ఇలా.. విస్తృత చర్యల దృష్ట్యా రోడ్డు ప్రమాదాల తీవ్రత ఒకింత తగ్గుముఖం పట్టింది. శాంతిభద్రతల విభాగం పరిస్థితి మాత్రం ఘోరంగా ఉంది. బ్లూకోల్ట్స్ వాహనాలున్నా, అవి ఎక్కడ తిరుగుతాయో ఎవరికీ కనిపించవు. మరమ్మతుల కారణంగా కొన్ని, పెట్రోలు కొరతతో కొన్ని తిరగవన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. దశాబ్దాల కిందట ఏర్పాటుచేసిన రాత్రిగస్తీ మార్గాల్లోనే గస్తీ పోలీసులు తిరుగుతుంటారు. సుమారు 150 వరకు గస్తీ బీట్లు ఉండగా వంద బీట్లలో గస్తీ తిరగడం పోలీసులకు కష్టసాధ్యంగా మారుతోంది. సిబ్బంది కొరత కారణంగా

...మిగతా 10లో

300 ఎకరాల స్వాధీనానికి రంగం సిద్ధం

వన్‌టౌన్, న్యూస్‌టుడే



106 అర్జీల్లో పరిశీలన పూర్తి

11 క్రిమినల్ కేసులు నమోదుకు సిఫార్సు

ఈనాడు-ఈటీవీతో జేసీ సృజన

ఆక్రమణదారుల చెరలో ఉన్న 300 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనపర్చుకొనేందుకు యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. దీని విలువ రూ.వందల కోట్లలో ఉంటుందని అంచనా. భూ దస్త్రాల తారుమారుపై విచారణ చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సిఫార్సుల మేరకు ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. సిట్ విచారణ చేపట్టి ఈనెల 28వ తేదీ నాటికి రెండు నెలలు పూర్తి కావస్తోంది. మరో రెండు నెలల పాటు దర్యాప్తు గడువును పొడిగించాలని సిట్ ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈమేరకు దర్యాప్తు గడువు పొడిగిస్తూ ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో సిట్ సభ్యురాలు, సంయుక్త కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఈనాడు-ఈటీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

ప్రతీ కేసునూ జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం...

సిట్‌కు వచ్చిన అర్జీల్లో ప్రతీదాన్నీ జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం. మొత్తం దరఖాస్తుల్లో సిట్ పరిధిలోకి 337 కేసులు వచ్చాయి. వీటిల్లో 106 కేసుల దర్యాప్తు పూర్తి అయింది. ఈ కేసుల ద్వారా ఆక్రమణల చెరలో ఉన్నట్టు గుర్తించిన 300 ఎకరాలను స్వాధీనపర్చుకోవాలని సిఫార్సు చేశాం. ఇంతవరకూ పరిశీలన పూర్తయిన వాటిలోని 11 కేసులు నేర స్వభావంతో ముడిపడి ఉన్నందున వాటిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాం. మరో 43 కేసులతో సంబంధం ఉన్న వారిపై క్రమశిక్షణ చర్యలను తీసుకుంటే సరిపోతుందనే అభిప్రాయం

...మిగతా 10లో


కృష్ణ డిగ్రీ కళాశాల

కృష్ణ డిగ్రీ కళాశాలపై ఇదీ ప్రభుత్వ వైఖరి

వెంటాడుతున్న అధ్యాపకుల కొరత

సెప్టెంబరులో నాక్ బృందం పర్యటన

అయితే నాక్‌ఏంటీ

న్యూస్‌టుడే - మద్దిలపాలెం

ఏ కళాశాలైనా నాక్ 'ఎ' గ్రేడు సాధిస్తే.. ఆ కళాశాలకు లభించే గౌరవమే వేరు. ఈ గ్రేడు అంత ఆషామాషీగా రాదు. ఆ కళాశాల అందించే విద్యా ప్రమాణాలు.. వసతులు.. ఉత్తీర్ణత శాతాలపై ఆధారపడి ఉంటుంది. నాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) వీటన్నిటినీ పరిశీలించి సంతృప్తి చెందితేనే అది సాధ్యమవుతుంది. నగరంలోని ఓ ప్రముఖ కళాశాల ఈ గుర్తింపునకు కేవలం '.06' దూరంలో ఉంది. సెప్టెంబరులో నాక్ బృందం ఈ కళాశాలకు వస్తోంది. కొన్ని సమస్యలు వేధిస్తుండటంతో ఇప్పుడా కళాశాలకు 'ఎ' గ్రేడు లభిస్తుందా? కమిటీ సంతృప్తి చెందుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాలో ఇంటర్ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి డిగ్రీ ఎక్కడ చదవాలనుకుంటున్నావ్ అని ఎవరైనా అడిగితే ఠక్కున చెప్పేది కృష్ణ డిగ్రీ కళాశాల పేరే. ఈ కళాశాలకు జిల్లాలో అంత పేరుంది మరి.. దీనికి స్వయంప్రతిపత్తి హోదా కూడా ఉంది. ఇక్కడ చదివిన ప్రతీ విదార్థి ఉన్నత స్థానాల్లో నిలిచారు. మాజీమంత్రి కింజరపు ఎర్రన్నాయుడు, ప్రస్తుత కేంద్ర విమానాయాన శాఖమంత్రి అశోక్‌గజపతిరాజు ఇక్కడ విద్యను అభ్యసించినవారే. ఇంతటి ప్రాధాన్యం కలిగిన కళాశాలపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. ఇది నాక్ గుర్తింపునకు అవరోధంగా మారింది. ప్రధానంగా అధ్యాపకులు కొరత వెంటాడుతోంది. కొన్ని ప్రధాన సబ్జెక్టులను చెప్పే వారు కరవయ్యారు.


శిథిలావస్థకి చేరుకున్న వ్యాయామ, ఎన్‌సీసీ, జేకేసీ విభాగాల భవనం

విద్యార్థుల సంఖ్య : 2112

డిగ్రీ కోర్సులు :
బీఏ, బీకాం, బీఎస్సీ

పీజీ కోర్సులు :
ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ బోటనీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎం.ఎ. ఇంగ్లీష్

డిగ్రీ విద్యార్థుల సంఖ్య : 1900
పీజీ విద్యార్థుల సంఖ్య : 212
ఉండాల్సిన అధ్యాపకులు : 64
ఉన్న అధ్యాపకులు : 52

వ్యాయామ అధ్యాపకుడు-1
కెమిస్ట్రీ-5, ఫిజిక్స్-1
కామర్స్-2, పాలిటిక్స్-1
కంప్యూటర్ సైన్స్-1
బయోటెక్నాలజీ-1

మిథ్యగా.. వ్యాయామ విద్య

ఈ కళాశాలలో చదివిన ప్రతివిద్యార్థి ఎన్‌సీసీ, క్రీడలపై ఆసక్తి కనబరుస్తుంటారు. వ్యాయామ, ఎన్‌సీసీ, జెకేసీ మూడు విభాగాలు ఒకే భవనంలో కొనసాగుతున్నాయి. ఇవిపూర్తిగా దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులున్నారు. ఈ భవనం బయట పగుళ్లతో కనిపిస్తోంది. పునాది భాగం కూలిపోయే స్థితిలో ఉంది. చెస్, క్యారమ్స్ ఆడే గదుల్లో విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. వర్షం పడితే నీళ్లు లోపలకి వస్తాయి. మరి నాక్ బృందం పర్యటన సమయంలో ఇలాంటివి ఇబ్బంది కావచ్చు.

నాక్‌కు ఏం చెబుతారు?

ఈ కళాశాల ప్రస్తుతం 2.94 పాయింట్లతో నాక్ 'బి' గ్రేడ్‌లో ఉంది. 'ఎ' గ్రేడ్ సాధించడానికి మరో .06 పాయింట్లు అవసరం. దీనికోసం ఇప్పుడున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు ఏ గ్రేడు కోసం కృషి చేస్తున్నా.. కొంత ఆందోళన కూడా లేకపోలేదు. నాక్ కమిటీ సెప్టెంబరు 22, 23న రెండురోజుల పాటు కళాశాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. వారిచ్చే ఫలితంపై కళాశాల గ్రేడు ఆధారపడి ఉంటుంది. మరి అధ్యాపకుల కొరత.. ఇతర సమస్యలు నాక్ పరిగణలోకి తీసుకుంటే ఏంటని అధ్యాపకులు మదనపడుతున్నారు.


కళాశాలలో అధ్వానంగా కనిపిస్తున్న వేదిక


వ్యాయామ విభాగంలో ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

ఖాళీల పూరింపు లేదు..

డిగ్రీ, పీజీ కలిపి 2112 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుంటే కేవలం కేవలం 52 మంది అధ్యాపకులతో నెట్టుకొస్తున్నారు. వీరిలో 41 మంది రెగ్యులర్ కాగా, 12 మంది ఒప్పంద అధ్యాపకులు. జిల్లాలో బదిలీలు జరగక ముందు కళాశాలలో మొత్తం 64 మంది అధ్యాపకులుండేవారు. ఇటీవలే బదిలీల్లో ఐదు సంవత్సరాలు పైబడి ఈ కళాశాలలో పనిచేసిన వారు సుమారు 12 మంది ఇతర ప్రాంతాలకు బదిలీలపై వెళ్లారు. రెండునెలలు గడిచినా ఆ స్థానాలను భర్తీ చేయలేదు. ఈ కళాశాలలో సెమిస్టర్ పద్ధతిలో పరీక్షలు జరుగుతుంటాయి. మరికొద్ది రోజుల్లో పరీక్షలున్నాయి. సబ్జెక్టు టీచర్లు లేకుంటా పరీక్షలెలా రాయాలని విద్యార్థులు అంటున్నారు.

అందరి సహకారంతో 'ఎ' గ్రేడ్ సాధిస్తాం



అందరి సహకారంతో ముందుకు సాగుతాం. తప్పకుండా 'ఎ' గ్రేడ్ సాధించి తీరుతాం. కళాశాలలో అధ్యాపకుల కొరత వాస్తవమే. ఖాళీగా ఉన్న పోస్టుల్లో గెస్టు ఫ్యాకల్టీలుగా పనిచేయడం కోసం దరఖాస్తులు కోరతాం. వ్యాయామ విభాగం, ఎన్‌సీసీ, జెకేసీ భవనం మరమ్మతులు చేయిస్తాం. రూసా నిధులు రూ. 2 కోట్లు కోరగా మొదటివిడతగా రూ. 50 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధుల నుంచి మరమ్మతులు చేపడుతున్నాం. నాక్ కమిటీ వచ్చేసరికి కళాశాలను అభివృద్ధి చేస్తాం.

– డాక్టర్ వి.చంద్రశేఖర్, డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్

బస్సు, ట్రాలర్ లారీ ఢీ

ప్రయాణికులకు స్వల్ప గాయాలు

నాతయ్యపాలెం(అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై నాతయ్యపాలెం బస్టాపు వద్ద ట్రాలర్ లారీ, బస్సు ఢీకొన్న ప్రమాదంలో పలువురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాతయ్యపాలెం బస్టాపు సమీపంలోని వేగ నియంత్రిక వద్ద ట్రాలర్ లారీ డ్రైవర్ ఆకస్మాత్తుగా బ్రేక్ వేశారు. దీంతో వెనక కాకినాడ నుంచి విశాఖ వైపు వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు లారీని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగంలో ఉండే అద్దం పగిలి నుజ్జయింది. బస్సులో ఉన్న వారిపై అద్దం ముక్కలు పడడంతో డ్రైవర్ సహా నలుగురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. బస్సులో సుమారు 21 మంది ప్రయాణికులున్నారు. గాయపడిన వారిని స్థానికులు దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. మిగతా ప్రయాణికులను వేరే బస్సులో నగరానికి పంపించారు. అనుకోని సంఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారంతో గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బస్సు అద్దం ముక్కలు ట్రాలర్ లారీపై చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యం

మేడపై నుంచి పడి వ్యక్తి మృతి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మద్యం మత్తులో మేడపై నుంచి పడి ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. దీనికి సంబంధించి మహారాణిపేట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మహారాణిపేటలోని ప్రేమ ఆసుపత్రి వెనుక వీధిలో నివాసముంటున్న బొబ్బిలి రవీంద్రకుమార్ (35) కేబుల్ లైన్‌మన్‌గా పనిచేస్తున్నారు. శనివారం రాత్రి అర్ధరాత్రి మద్యం తాగి డాబా పైకి వెళ్లారు. మద్యం మత్తులో తూగుతూ మేడపై నుంచి కిందపడిపోయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రెడిట్ కార్డులో నగదు మాయం

ఉక్కునగరం, న్యూస్‌టుడే: ఉక్కునగరానికి చెందిన ఒక వ్యక్తి క్రెడిటు కార్డు నుంచి నగదు మాయమైందని ఆదివారం స్టీలుప్లాంటు పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉక్కు కర్మాగారంలోని ఎస్ఎంఎస్-2లో డిప్యూటీ మేనేజరుగా చేస్తున్న కె.సుబ్బారావుకు చెందిన సిటీ బ్యాంకు క్రెడిట్ కార్డు నుంచి రూ.29,421లు నగదు కోత విధించినట్లు శనివారం రాత్రి సంక్షిప్త సమాచారం వచ్చింది. కనీసం తనకు ఓటీపీ కూడా రాలేదని, వెంటనే కస్టమర్ కేర్‌కు సమాచారం ఇచ్చి కార్డును డియాక్టివేటు చేసినట్లు తెలిపారు. బాధితుడు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు యువకుల్ని కాపాడిన కమ్యూనిటీ గార్డులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ఆదివారం సాయంత్రం తెన్నేటిపార్కు తీరంలో ఈతకు దిగి కెరటాల తీవ్రతకు కొట్టుకుపోతున్న ఇద్దరు యువకుల్ని కమ్యూనిటి గార్డులు అప్పన్న, శ్రీరాం కాపాడారు. అలల తీవ్రత అధికంగా ఉందని సందర్శకులు హెచ్చరిస్తున్న ఇద్దరు యువకులు ఈతకు దిగారు. వీరిని కెరటాలు లాక్కెళ్లటం చూసిన సందర్శకులు కేకలు వేయటంతో తీరంలో ఉన్న కమ్యూనిటి గార్డులు వెంటనే సముద్రంలో దూకి యువకుల్ని రక్షించారు. ఆరిలోవ ప్రాంతానికి చెందిన వారని, కేజీహెచ్‌కు చికిత్సకు పంపించామని తెలిపారు.


యువకుల్ని కాపాడుతున్న కమ్యూనిటీ గార్డులు

అంబేడ్కర్ కాలనీలో చోరీ

మధురవాడ, న్యూస్‌టుడే: పోతినమల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో శనివారం రాత్రి చోరీ జరిగినట్లు కేసు నమోదైందని పీ.ఎం.పాలెం పోలీసుస్టేషన్ సీఐ కె.లక్ష్మణమూర్తి పేర్కొన్నారు. ఆ వివరాలు.. 4వ వార్డు పరిధిలోని బోరవానిపాలెం అంబేడ్కర్ కాలనీలో తనికెళ్ల మనోహర్ కుటుంబ సభ్యులతో నివాసముంటున్నారు. శనివారం అందరూ నగరంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటికొచ్చే సరికి ఇంటి ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడు, తులంన్నర బంగారు గొలుసు, వెయ్యి నగదు చోరీకి గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. ఆ ఇంటికి సమీపంలో రమణ అనే వ్యక్తి ఇంట్లో తాళాలు పగులగొట్టి చోరీకి యత్నించినా.. వస్తువులేవీ లేకపోవడంతో అక్కడికి సమీపంలో ఉన్న బి.కె.మూర్తి ఇంటికి వెళ్లారు. ఆ ఇంట్లో ప్రవేశించేందుకు గోడెక్కగా అది కూలడంతో నిందితులు వెనుదిరిగినట్లు సీఐ పేర్కొన్నారు. క్లూస్‌టీం సిబ్బంది వేలి ముద్రలు సేకరించారు. నేరవిభాగపు ఎస్ఐ అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నిందితుల అరెస్టు

చోరీ సొత్తు స్వాధీనం

మధురవాడ, న్యూస్‌టుడే: పోతినమల్లయ్యపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడిన ఇద్దరు పాత మహిళా నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ కె.లక్ష్మణమూర్తి తెలిపారు. ఆ వివరాలు.. నగరంలోని అల్లిపురానికి చెందిన జి.అప్పలనర్సమ్మ, షేక్ భాను శనివారం మధురవాడ బ్రిడ్జి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా.. గస్తీలో ఉన్న ఎస్ఐ అప్పారావు వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈనెల 21వ తేదీన పీఎంపాలెం రెండో బస్టాప్ వద్ద వెండి ఆభరణాల దుకాణంలో చోరీ చేసినట్లు నిందితులు అంగీకరించారు. వారి వద్ద నుంచి 18 జతల వెండి పట్టీలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నేరవిభాగపు ఎస్ఐ అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.



రేడియో పాఠాలు ఆలకిస్తున్న విద్యార్థులు

వింటాం.. నేర్చుకుందాం..

పరవాడ, న్యూస్‌టుడే

రేడియో పాఠాలతో ఎన్నో ప్రయోజనాలు

పాఠశాలల్లో సక్రమంగా ఉపయోగిస్తేనే ఫలితం

విద్యారంగ నిపుణుల సూచనలు

తరగతి గదిలో విద్యార్థి నిత్యం ఉత్సాహంగా ఉండాలి. వివిధ కృత్యాల్లో చురుగ్గా పాల్గొనాలి. దీనికి బోధన ఒక్కటే సరిపోదు. ఈ లక్షణాలతోపాటు వారిలో మానసిక వికాసం, సృజనాత్మకతను పెంపొందించడానికి సర్వశిక్షా అభియాన్ రేడియో పాఠాలకు శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది ఈ కార్యక్రమం ప్రారంభించి వారం రోజులు అయినా జిల్లాలోని పలు పాఠశాలల్లో రేడియోలు అందుబాటులో లేకపోవడం.. ఒకవేళ ఉన్నా మరమ్మతులకు గురవడంతో విద్యార్థులు వీటికి దూరంగా ఉన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు చొరవ తీసుకుని రేడియో పాఠాలు నూరుశాతం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

మొదటి పాఠం వినాయక చవితిపై..

ఈనెల 21 నుంచి ప్రారంభమైన రేడియో పాఠాల్లో మొదటి పాఠంగా వినాయక చవితి పర్వదినంపై పాఠ్యాంశం ప్రసారం చేశారు. తెలుగుకు సంబంధించి వివిధ పదాలకు అర్థాలు, గేయాలు, చిన్న చిన్న కథలు, ఆంగ్లానికి సంబంధించి.. పాఠాలు, చిన్నచిన్న పదాల ఉచ్ఛారణ, వాటికి అర్థాలు, ఆంగ్లంలో మాట్లాడడం ఎలా.., పరిసరాల విజ్ఞానానికి సంబంధించి నీతికథలు, ఆహార అలవాట్లు, చుట్టూ ఉన్న పరిసరాలు, ఆటలు, పాటలు, సామాజిక అంశాపై రోజువారీగా పాఠాలు ప్రసారం కానున్నాయి.



రేడియో మరమ్మతులకు ఇవ్వడంతో పాఠాలకు దూరంగా ఉన్న పరవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

జిల్లా వ్యాప్తంగా సుమారు 4300 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. చదివిన దాని కన్నా విన్నది, చూసినది ఎక్కువగా గుర్తించుకుంటారని... కథలు, గేయాలు, పాటల ద్వారా బోధన చేస్తే విషయం విద్యార్థుల మస్తిష్కంలోకి వేగంగా వెళ్తుందనే ఉద్దేశంతో 'వింటాం... నేర్చుకుందాం' కార్యక్రమం పేరుతో ఈనెల 21 నుంచి రేడియో పాఠాలు వినిపించాలని సర్వశిక్షా అభియాన్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పాఠశాలల్లో రేడియో పాఠాలు ప్రారంభమయ్యాయి. ఏరోజు.. ఏ పాఠాలు వినిపించనున్నారో తెలిపే కాలపట్టికను ప్రకటించి ఉపాధ్యాయులకు అందజేశారు.

మూలకు చేరిన రేడియోలు

జిల్లాలోని అన్ని పాఠశాలలకు గతంలోనే రేడియోలు కొనుగోలు చేసి ఇచ్చారు. వాటిని సరిగా వినియోగించకపోవడంతో మరమ్మతులకు గురయ్యాయి. దీంతో పలు పాఠశాలల్లో విద్యార్థులు గత నాలుగు పాఠాలకు దూరంగా ఉన్నారు. రేడియోలను బాగు చేయించడానికి ఇచ్చామని, వచ్చిన వెంటనే పాఠ్యాంశాలను వినిపిస్తామని పలువురు ఉపాధ్యాయులు చెబుతుండడం గమనార్హం. రేడియో పాఠాలను వినిపిస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, ప్రతి పాఠశాలలో అవి పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యారంగ నిపుణులు కోరుతున్నారు.

రేడియో పాఠాలతో ఇవీ ప్రయోజనాలు..

- రేడియో పాఠాలతో ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో ఏకాగ్రత, శ్రవణ నైపుణ్యాలు పెంపొందుతాయి.
- విద్యార్థులు ఉపాధ్యాయుడు బోధించడం కన్నా వినడం ద్వారా పాఠాన్ని నేర్చుకోవడానికి ఎక్కువ శ్రద్ధ చూపుతారు.
- స్వయంగా వీటిపట్ల ఆసక్తి కనబరచడం వల్ల పాఠ్యాంశాలు త్వరగా నేర్చుకుంటారు.
- అభినయ గేయాలు, కథలు, ఆంగ్ల పద్యాలను విని, వాటిని తిరిగి విద్యార్థులు చెప్పడం వల్ల సరైన పద్ధతిలో పాఠ్యాంశాలు నేర్చుకుంటారు.
- బాలబాలికలు ఆటలు, పాటల ద్వారా పాఠాలు నేర్చుకోవడం వల్ల వారి అభ్యసన సామర్థ్యం పెరుగుతుంది.
- విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక చైతన్యం, ఆరోగ్య రక్షణ, బాలల హక్కులపై అవగాహన పెరగడంతో పాటు పాఠశాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది.

విద్యార్థులకు తప్పకుండా వినిపించాలి..



రేడియో పాఠాల ప్రసారాలు ఈ ఏడాది ఈనెల 21న ప్రారంభించాం. ఇప్పటికే ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. పాఠశాల గ్రాంట్లతో ఆయా పాఠశాలల్లో రేడియోలను సిద్ధం చేసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది. జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు క్రమం తప్పకుండా రేడియో పాఠాలు వినిపించాలి. వీటి ద్వారా సర్వశిక్షా అభియాన్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంలో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తుంది. ఇప్పటికే ఈ ఏడాదికి సంబంధించిన రేడియో పాఠాల షెడ్యూలును మండల విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు పంపాం.

– టి.శివరామప్రసాద్, విశాఖ ప్రాజెక్టు అధికారి, సర్వశిక్షాభియాన్

పర్యవేక్షణ బాధ్యత సీఆర్పీలు, ఎంఈవోలకు..

వింటాం.. నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 నుంచి నవంబరు 21వ తేదీ వరకు పాఠశాలల్లో రేడియో పాఠాలు వినిపించేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచిస్తూ ఎంఈవోలకు సర్వశిక్ష అభియాన్ నుంచి ఆదేశాలు వచ్చాయి. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు అర్ధ గంటపాటు పాఠాలు ప్రసారం చేయనున్నారు. 1, 2 తరగతులకు ఒక రోజు, 3, 4, 5 తరగతులకు మరో రోజు పాఠాలు ప్రసారమయ్యేలా ప్రణాళిక తయారు చేశారు. పాఠశాలల్లో రేడియోలు లేకపోతే వెంటనే పాఠశాల గ్రాంటు నుంచి కొనుగోలు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. రేడియో పాఠాలు బాలలకు సక్రమంగా వినిపిస్తున్నదీ లేనిదీ పర్యవేక్షణ బాధ్యతను పాఠశాల సముదాయ సీఆర్‌పీలకు, ఎంఈవోలకు అప్పగించారు. సోమవారం నుంచి గురువారం వరకు విద్యార్థుల పాఠ్యాంశాలకు సంబంధించిన రేడియో పాఠాలు, శుక్రవారం ఉపాధ్యాయులకు సంబంధించిన శిక్షణ పాఠం ప్రసారం అవుతాయి.

గడువు పెంపుపై ఇంకా వెలువడని ఉత్తర్వులు

స్పష్టత ఇవ్వకున్నా విచారణ ముందుకే
సిట్ అధికారుల నిర్ణయం

న్యూస్‌టుడే, వన్‌టౌన్ : భూదస్త్రాల తారుమారుపై ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ గడువు ఈనెల 28వ తేదీ సోమవారంతో ముగియనుంది. మరోవైపు ఇంకా విచారణ పూర్తి కాలేదు. గడువు మరో రెండు నెలల పాటు పొడిగించాలని వారం క్రితం ప్రభుత్వానికి సిట్ లేఖ రాసింది. గడువు పొడిగింపునకు గల కారణాలను ఆ లేఖలో ప్రస్తావించారు. శనివారం వరకూ దీనిపై ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడంతో కాస్త ఉత్కంఠ నెలకొంది.

వడివడిగా మొదలై... వేగం పుంజుకుని...

భూదస్త్రాల తారుమారుతో పాటు మాజీ సైనికులకు, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ బాధితులకు ఇచ్చిన భూములకు సంబంధించి జారీ చేసిన నిరభ్యంతర పత్రాల పరిశీలన తదితర అంశాలపై దాదాపు 337 ఫిర్యాదులు సిట్‌కు అందాయి. వీటిలో ఇంతవరకూ 106 విచారణ పూర్తయింది. ఇంకా 231 అర్జీలను పరిశీలించి విచారణ ప్రక్రియను పూర్తి చేయాల్సిఉంది. సిట్ కార్యకలాపాలు జూన్ 28న ప్రారంభమయ్యాయి. జులై 20 వరకూ అర్జీలు స్వీకరించారు. 2800 పైచిలుకు అర్జీలు రావడంతో వాటిని వర్గీకరించడానికి పదిరోజులకు పైగా సమయం పట్టింది. వాటిలో సిట్ పరిధిలోకి వచ్చిన 337 అర్జీలపై విచారణ మొదలుపెట్టింది. దీని కోసం పలువురు తహసీల్దార్లు, డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా రప్పించారు. సెలవులు సైతం తీసుకోకుండా పనిచేస్తూనే ఉన్నారు.

వరుస సెలవులతో జాప్యం?

పూర్వ కాలం నాటి భూ కేటాయింపులపై కూడా సిట్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో రికార్డుల పరిశీలన, క్షేత్ర స్థాయిలో భూముల వివరాలను ఆరా తీయడం ఇలా అన్ని అంశాలను కూలంకుషంగా పరిశీలించడంతో ఒక్కో కేసు కొలిక్కి రావడానికి ఎక్కువ సమయం పడుతోంది. ఈ కారణంగా మరో రెండు నెలల పాటు పొడిగించాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. దానిపై ప్రభుత్వం నుంచి ఇంతవరకూ అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. ఇటీవల వరుస సెలవులు రావడంతో గడువు పొడిగింపు ఉత్తర్వులు వెలువడడంలో జాప్యం జరుగుతోందని సిట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ రోజు కాకున్నా రేపైనా పొడిగింపు ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు సిట్‌కు సంకేతాలు అందాయి. దీంతో ఉత్తర్వులతో పని లేకుండా విచారణ ప్రక్రియను యథాతథాంగా కొనసాగించాలని సిట్ అధికారులు నిర్ణయించారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సిట్ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.

గిరిజన హక్కులకు ఐక్యంగా కృషి చేద్దాం: ఎమ్మెల్యే కిడారి



సమావేశంలో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు, పక్కన భెల్ అధికారులు

బీహెచ్‌పీవీ(అక్కిరెడ్డిపాలెం), న్యూస్‌టుడే: గిరిజన హక్కులకై గిరిజనులంతా ఐక్యంగా కృషి చేయాలని అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. భెల్ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ గిరిజన దినోత్సవం నిర్వహించారు. తొలుత భెల్ టౌన్‌షిప్‌లో గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు థింసా నృత్యంతో అలరించారు. అనంతరం భెల్ కళాభారతి ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే కిడారి మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల్లో గిరిజన రిజర్వేషన్ ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా గిరిజన సంక్షేమానికి నాయకులు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో భెల్ జీఎం శ్రీనివాస్, డీజీఎం సృజన, భెల్ గిరిజన సంఘ నాయకులు ఎస్.సాహు, సైదులు, ఆదినారాయణదొర, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



అప్పికొండ తీరంలో ముందుకు వచ్చిన అలలు

అప్పికొండ తీరంలో 'అల'జడి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : అల్పపీడన ప్రభావంతో అప్పికొండ సముద్రతీరం అల్లకల్లోలంగా మారింది. ఆదివారం అలల తీవ్రత పెరిగి బాగా ముందుకు రావడంతో సందర్శకులు భయాందోళన చెందారు. పర్యాటకులు తీరంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దువ్వాడ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. రెండురోజుల పాటు అలల తీవ్రత ఉంటుందని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పెందుర్తి

దోమలపై దండయాత్రకు ప్రత్యేక కార్యక్రమం

వేపగుంట: వేపగుంట పరిసర ప్రాంతాల్లో దోమల నివారణకు పెద్ద ఎత్తున ఫాగింగ్ చేయాలని జోనల్ కమిషనరు ఎన్.శివాజీ, ప్రజారోగ్యవిభాగ అధికారిణి కె.వి.జ్యోతి ఆదేశాల మేరకు సిబ్బంది ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జోన్‌కు కేటాయించిన 9 ఫాగింగ్ యంత్రాలతో కొండవాలు ప్రాంతాలైన బంటాకాలనీ, అప్పలనర్సయ్యకాలనీ, బీసీకాలనీ, ముత్యమాంబకాలనీ, ఎస్సీకాలనీ ప్రాంతాల్లో ఫాగింగ్ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్పికొండ తీరంలో నిమజ్జనాలకు ఏర్పాట్లు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : 55వార్డు పరిధిలోని అప్పికొండ తీరంలో వినాయక నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. జీవీఎంసీ, రెవెన్యూ ఆధ్వర్యంలో తీరం పొడవునా విద్యుత్, మంచి నీటి సౌకర్యం కల్పించడంతోపాటు గజ ఈతగాళ్లను నియమించారు. గాజువాక, పెదగంట్యాడ, ఇతర ప్రాంతాల్లోని వినాయక విగ్రహాల నిమజ్జనాలు ఇక్కడే జరుగుతుండటంతో అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేశారు. దువ్వాడ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓ బొజ్జ గణపయ్యా.. నీ బంటు మేమయ్యా..


కృష్ణానగర్ గణేశ్‌యూత్ ఏర్పాటు చేసిన శ్రీరామావతారం ప్రతిమ


పాత రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద


ప్రహ్లాదపురం యూత్ ఏర్పాటు చేసిన 21 అడుగుల శేషపాన్పు ప్రతిమ


సూర్రెడ్డిపాలెంలో ..


శ్రీలక్ష్మీభాగ్యనగర్‌లో గణపతి పూజాకమిటీ ఆధ్వర్యంలో...

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నియోజకవర్గంలోని పెందుర్తి, వేపగుంట, పరవాడ, సబ్బవరం ప్రాంతాల్లో వాడవాడలా విఘ్నాధిపతికి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మండపాల్లో గణేశుడిని ప్రతిష్ఠించి ఆరాధనలు, అన్నసమారాధనలు నిర్వహిస్తున్నారు. ఆదివారం పలు ప్రాంతాల్లో విశేషంగా పూజలు జరిపారు.

– న్యూస్‌టుడే బృందం


వెన్నెలపాలెం బీసీకాలనీలో ఆంజనేయస్వామిగా...


దేశపాత్రునిపాలెంలో..


పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్‌లో..


బాలాజీనగర్ వరలక్ష్మీ రెసిడెన్సీలో..


ఆర్టీసీ డిపో ఎదురుగా శ్రీమిత్ర అపార్ట్‌మెంట్‌లో..


పరవాడ బ్యాంకు సమీపంలో..


చందనపురికాలనీలో రేజింగ్‌రైడర్స్ ఏర్పాటు చేసిన ప్రతిమ


తానాం పాఠశాల మార్గంలో రాధాకృష్ణుల నడుమ విఘ్నేశ్వరుడు


ధర్మారాయుడుపేట కూడలిలో..


బొద్దపువానిపాలెంలో..


బాలాజీనగర్‌లో ఫ్రెండ్లీగైస్ ఆధ్వర్యంలో..


పరవాడలో అన్నసమారాధనను ప్రారంభిస్తున్న బండారు అప్పలనాయుడు


ఊరేగింపులో పాల్గొన్న వేపగుంట నాగలక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ వాసులు


పెందుర్తి బాలాజీనగర్‌లో బాలల ఆధ్వర్యంలో..


సబ్బవరం సాయినగర్ ఎస్సీకాలనీలో..


గొర్లెవానిపాలెం గ్రామంలో..

పెందుర్తి

పెందుర్తి వీధుల్లో చీకట్లు

న్యూస్‌టుడే, పెందుర్తి, పరవాడ



అధ్వానంగా రహదారులు

★ జీవీఎంసీ 71వ వార్డు వెలంపేట పోస్టాఫీసు వెనుక ప్రాంతంలో రహదారులు అధ్వానంగా మారాయి. వర్షాలు కురిస్తే బురదగా మారి నడవడానికి వీలు లేకుండా మారుతున్నాయి. అధికారులు స్పందించి రహదారులు వేయాలి.

– గొర్లె రామునాయుడు, వెలంపేట.

సమాధానం: మీ ప్రాంతంలో రూ. 16 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.

– వేంకటేశ్వరరావు, ఏఈ, ఆరో జోన్.

వీధి దీపాలు వెలగడం లేదు



★ 71వ వార్డు పులగవానిపాలెం రోడ్డులోని ప్రశాంతినగర్‌లో 29ఎ/2 స్తంభానికి ఉన్న వీధి దీపం మూడు నెలలుగా వెలగడం లేదు. దీపానికి మరమ్మతులు చేసి వెలిగేలా చర్యలు తీసుకోవాలి.

– ప్రసాద్, ప్రశాంతినగర్



★ 71వ వార్డు సూర్యానగర్‌లో 47బి/5/3 స్తంభానికి ఉన్న వీధి దీపం మూడు నెలలుగా వెలగడం లేదు. రాత్రిళ్లు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– సుశీల, సూర్యానగర్.



★ 71వ వార్డు ప్రకాశ్‌నగర్‌లో 2ఎ/1, 2ఎ/2, 2ఎ/1/1 స్తంభాలకు ఉన్న వీధిదీపాలు నెలలుగా పనిచేయడం లేదు. ఈ ప్రాంతంలో అంధకారం నెలకొంది. **– పీవీఎన్ ప్రసాద్, ప్రకాశ్‌నగర్.**

సమాధానం: మీ ప్రాంతాల్లోని వీధిదీపాలకు త్వరలో మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **– రాధిక, వీధిదీపాల నిర్వహణ ఏఈ, ఆరో జోన్.**

మీ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, రహదారి, వీధి దీపాలు, మురుగు, తదితర సమస్యలపై చిత్రాలను పంపాల్సిన వాట్సాప్ నెంబర్లు

పెందుర్తి, వేపగుంట	90598 98721
సబ్బవరం	80085 74807
పరవాడ	99890 07614

గుంతలు పడి..రాళ్లుదేలి..



★ పరవాడ కళాశాల, మండల పరిషత్తు కూడళ్లలో రహదార్లపై పెద్దపెద్ద గుంతలు పడి రాళ్లు దేలడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు తూతూమంత్రంగా మరమ్మతులు చేపట్టడంతో పనులు చేసిన వారం రోజులకే పరిస్థితి మళ్లీ మొదటికి వస్తోంది. రహదార్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలి. **– హరి, పరవాడ**

సమాధానం: మీ ప్రాంతంలోని రహదార్లను పరిశీలించి త్వరలోనే అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటాం. **– భోగలింగేశ్వరావు, ఏఈ, ఆర్అండ్‌బి,**

వర్షం పడితే చిత్తడే



★ పరవాడ మండలం ధర్మారాయుడుపేట వెళ్లే రహదారి రాళ్లుదేలి గోతులమయంగా మారింది. వర్షం పడితే చిత్తడిగా తయారుకావడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. **– నర్సింగరావు, రావాడ**

సమాధానం: రహదారి సమస్యను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **– వియ్యపు లక్ష్మి, సర్పంచి, రావాడ**

పెందుర్తి సినిమాలు

లక్ష్మీకాంత్ స్క్రీన్ 1: **జయ జానకి నాయక**
స్క్రీన్ 2: **ఆనందోబ్రహ్మ**

గోపాలపట్నం సినిమాలు

నరసింహ(3డి): **వివేకం,** శ్రీనరసింహ: **వీఐపీ,** సుకన్య: **అరున్‌రెడ్డి,** సౌజన్య: **ఫిదా,** శంకర: **అర్జున్‌రెడ్డి,** సత్యం: **ఆనందోబ్రహ్మ ,** మౌర్య: **జయ జానకి నాయక**

గాజువాక సినిమాలు

కన్య: **ఆనందోబ్రహ్మ,** శ్రీకన్య: **వివేకం,** శ్రీకన్య హెవెన్: **ఫిదా,** లక్ష్మీకాంత్: **వీఐపీ,** లక్ష్మి: **అర్జున్‌రెడ్డి,** విశేష్ : **ప్రతి క్షణం,** మినీ మోహినీ: **లై,** మోహినీ (35ఎంఎం): **అర్జున్‌రెడ్డి,** మోహినీ (70 ఎంఎం) : **జయ జానకి నాయక**

పరవాడ-లంకెలపాలెం రహదారిలో అంధకారం

- ⇨ తరచూ రోడ్డు ప్రమాదాలు
- ⇨ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు మరచిన అధికారులు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-లంకెలపాలెం ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. రహదారిలో వీధిదీపాలు లేని కారణంగా అంధకారం రాజ్యమేలడంతోపాటు గుంతలు ఉండడంతో అటుగా రాకపోకలు సాగించడానికి వాహనదారులు, పాదచారులు హడలిపోతున్నారు. ఇక్కడి రహదారిని ఆనుకుని ఫార్మాసిటీ ఏర్పాటు కావడంతో వాహనాల రద్దీని దృష్టిని దృష్టిలో ఉంచుకుని 8ఏళ్ల క్రితం ఏపీఐఐసీ అధికారులు రహదారిని విస్తరించి రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు నిమిత్తం డివైడర్‌ను కూడా నిర్మించారు. అప్పటి నుంచి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు విషయాన్ని అధికారులు మరిచారని స్థానికులు వాపోతున్నారు.



పరవాడ-లంకెలపాలెం రహదారిలో సెంట్రల్‌లైటింగ్ లేని దృశ్యం

★ ఈ మార్గం వెంబడి నిత్యం వేలాది మంది ఫార్మా, ఈ.భోనంగి ఇండస్ట్రియల్ పార్కు కార్మికులు, ఉద్యోగులతో పాటు ఇక్కడి కంపెనీలకు ముడి సరకులు తీసుకొచ్చే వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే సెంట్రల్ లైటింగ్ లేని కారణంగా తరచూ ప్రమాదాలు జరిగి వాహనాలు బోల్తాపడడంతో పాటు పలువురు మృత్యువాత పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, పాలకులు స్పందించి త్వరితగతిన సెంట్రల్ ఏర్పాటు చేయడంతోపాటు రహదారిపై పడిన గుంతలకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

★ దీనిపై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తిని సంప్రదిస్తే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు నిమిత్తం టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.



రహదారిలో ప్రమాదకరమైన గుంతలు

ఉత్సాహంగా ముగ్గుల, ఆటల పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: వినాయక ఉత్సవాల్లో భాగంగా పరవాడ జగన్నాథం వీధిలోని గణపతి మండపం వద్ద ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలతోపాటు చిన్నారులకు మ్యూజికల్ ఛైర్, లెమన్‌స్పూన్ పోటీలు నిర్వహించారు. 50 మంది మహిళలు పాల్గొని అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీల్లో గెడ్డం మీనాకుమారి(ప్రథమ), పైలా వెంకటలక్ష్మి (ద్వితీయ), మౌనిక(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికి ఎమ్మెల్యే బండారు సతీమణి మాధవీలత బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. రాత్రికి వినాయకున్ని పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేశారు.

★ పరవాడ గ్రంథాలయంలో ఆదివారం సాయంత్రం స్థానిక యువత వర్రి చంద్రశేఖర్, బండారు శ్రీను ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. వీటిని ఉపాధ్యాయుడు కోరుప్రోలు గంగాధర్, జడ్పీ బాలుర పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ పైలా హరీష్ పోటీలను ప్రారంభించారు. క్విజ్ పోటీల్లో 11 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాధవీలత

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

వినాయక నిమజ్జనాలపై పెందుర్తి సీఐ మురళి



వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

పెందుర్తి, న్యూస్‌టుడే: వినాయక ఉత్సవాల్లో భాగంగా విగ్రహ నిమజ్జనాల సమయంలో నిర్వాహకులు నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని పెందుర్తి సీఐ జె.మురళి హెచ్చరించారు. ఆదివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. నిమజ్జనాల సమయంలో బాణసంచా కాల్చడం, డీజే ధ్వని వ్యవస్థ, యువతులతో అసభ్య నృత్యాలు చేయించడం వంటి చర్యలు పూర్తిగా నిషేధమన్నారు. సెప్టెంబర్ 4వ తేదీలోగా అన్ని విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. రాత్రి 10గంటల లోపు మాత్రమే నిమజ్జనాలకు అనుమతిస్తామన్నారు. వినాయక విగ్రహాలను సరిపల్లి, పినగాడి చెరువుల్లో మాత్రమే నిమజ్జనాలు చేయాలని సూచించారు.

నేడు జిల్లా స్థాయి విలువిద్య, రైఫిల్ షూటింగ్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్లో సోమవారం ఉదయం 9 గంటల నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్)ఆధ్వర్యంలో డీఈవో ఆదేశాల మేరకు జిల్లా స్థాయి విలువిద్య, రైఫిల్ షూటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.సీతామహాలక్ష్మి, స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి జి.మధుబాబు ఆదివారం తెలిపారు. అండర్ 14, 17 బాలబాలికల విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో సత్తా చాటిన బాలబాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలి



వైద్యశిబిరంలో మందులు అందజేస్తున్న దృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు, అభాగ్యులకు వైద్యులు సేవా భావంతో చికిత్స అందించాలని గోపాలపట్నం ప్రాంతానికి చెందిన ఆయుర్వేద వైద్య నిపుణులు ఎ.సూర్యనారాయణ పట్నాయక్ అన్నారు. ఆదివారం పెందుర్తిలోని ద్రోణంరాజునగర్ కాలనీలో ఆయన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైద్యులు పి.సుశీల, బి.జోత్స్న, పృథ్వీ, రామలక్ష్మి, కేవీపీ చంద్రమౌళి, తదితరులు స్థానికులకు ఉచితంగా బీపీ, మధుమేహం, ఆస్తమా, డెంటల్, ఆర్థరైటిస్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి స్థానిక నాయకులు అయితంశెట్టి నూకరాజు, పెందుర్తి జూనియర్ కళాశాల వృత్తి విద్య విద్యార్థులు సహకారం అందించారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద్, తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: సాయి హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదానం, కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పెందుర్తి రాతి చెరువు ప్రాంతంలోని భూలోకమాంబ ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పీలా శ్రీనివాసరావు, తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు శరగడం చిన అప్పలనాయుడు, వేగి దివాకర్, పెందుర్తి సీఐ జె.మురళి, తదితరులు అతిథులుగా హాజరయ్యారు. రక్తదానం చేసిన యువకులకు ధ్రువపత్రాలు అందజేశారు. రోటరీ రక్తనిధి కేంద్రం ప్రతినిధులు 50యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సంస్థ అధ్యక్షుడు దాడి శ్రీను తెలిపారు. అలాగే 200 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

CLASSIFIEDS

REAL ESTATE

LAND FOR SALE

373 Sq.Yd. Residential Open Land for Sale at Gajuwaka, K.L.Rao Nagar, Opp. Saibaba Temple. Cont: 9885410035 / 9133444450.

PLOT FOR SALE

280 Sq.Y. East & Main Road Facing Commercial Open Land at B.C. Road, Gajuwaka, TNR Function Hall side. ✆ 9573828888 / 9705999995.

378 Sq.Yrds. Open Residential Land for Sale Peace full area at Aganampudi. Cont: 7013859043 / 9441858022.

JOBS

Server Admins -2 Posts (Visakhapatnam) 2 years experience (MSCE and VM VARE Certified), Desktop Engineers-5 Posts (Visakhapatnam/ Vizianagaram) Freshers/ experienced, Electricians/ CCTV Technicians: 2 Posts 1-Year experience, Monitors and Mobile Technicians: 2 Posts (VZM) 2 Years experience, Inverters and UPS: 2 Posts (VZM) 1- Year experience, Co-Ordinator-1 Post (VZM) Min 2 years experience Handling Service Division in Multiple areas. Contact 8332077777/ 7729994635, Email: careers@serviceat365.com

AUTOMOTIVE

VEHICLES FOR SALE

కార్లు అమ్మకం: (1) మారుతి వేగనార్ (2) ఫోర్స్- తుఫాన్ (3) మారుతీ ఆల్టో 800 (4) ఫోర్డ్‌ఫిగో (5) ఇండికావిస్టా (6) టాయోటా ఇతియోస్ అమ్మకం. సంప్రః ✆ 92466 11933, 84669 91133.

లక్ష్మీ హుండాయ్, రాజమండ్రి వారి మెగా used Cars మేళా: Santro XING-12, i10-1, i20-1, WagonR-2, Ford ikon-2, Ford Fiesta-1, Alto LXI-1, Nano-2, Zen-3, Alto K10-1, Alto LXI-2, Honda City-2, Polo-1, Beat-1, Ford Figo-1, Indica-2, Datsun Go-1, Eon-2, Getz(P)-1, Verna-1. సంప్రదించండి: 88866 53393, 80966 66196.

BUSINESS SERVICES

శుభవార్త Alra Reach Companyలోపనిచేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ బిజినెస్ డెవలపర్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్ర. 8686694171, 7075077989

BUSINESS OFFER

Bitcoin & Forex Trading Good Investment Plans Done By in Your Account Only Monthly Returns (100% Security) ✆ 8074404163.

Earn Hand Full Income With Reputed Publishers Marketing IIT Foundation Books To School. ✆ 8520024576 / 9393666614

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్. ✆ 77940 62711.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 99851 82315.

ప్లాస్టిక్ పరిశ్రమ - మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ప్రై॥, ✆ 82978 57530.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 95810 56713.

పార్ట్ / పుల్ టైం (ఇంట్లో ఉంటూ) MLM కంపెనీకి వర్క్ చేస్తూ వారం వారం అధిక ఆదాయం (నిరుద్యోగులు, గృహిణిలు, విద్యార్థులు). Cont: 8142203674, 7799406283

XEROX

WANTED

Wanted Hotel with Restaurant for Long Lease in Visakhapatnam or Vizianagaram Contact: 0891-6666202 (10AM - 7PM only)

కొత్తగా ప్రవేశపెట్టిన వాటర్ ప్యూరిఫైర్ ఎత్రిక్ లేప్- ఎయిర్ ప్యూరిఫైర్ సేల్ చేయుటకు అర్హత- కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఏజెంట్స్ కావలెను. ✆ 9866088374, 9505378005.

EDUCATION

TUITIONS

IIT/ Bitsat/ Neet & Long Term exclusively only for Chemistry, Maths, physics at Home/ Institute A/C Classes ✆ 9989399329, 9441716866.

SPOKEN ENGLISH

Spoken English, IELTS & PTE Batches Commence on Aug 28, 2017 Morning & Evening Batches. Contact Mrs. Sheila Jackson, Ph: 9848498510, Olivet English Institute, VSP

HOME TUTIONS

"ACHIEVERS" HOME Tuitions (Exp 15 Yrs) 1st-10th, Inter, +1, +2, EAMCET, NEET, IIT, Engg., * Exp Fac* * Weekly Tests* (Spl. Care for "Average" Students) Ph : 9581919451.

JOB TRAINING

నిరుద్యోగ యువతియువకులకు హార్డ్‌వేర్ చే ఉచిత శిక్షణ మరియు ఉపాధి, హాస్టల్ సదుపాయం కూడా కలదు. ✆ 9642434570, 9573344477.

HEALTH CARE

మందు మాన్పించబడును. త్రాగేవ్యక్తికి తెలియకుండా (ఆల్కహాల్-డ్రగ్స్), సెక్స్ పవర్ పెంచుకొనుటకు, సెక్స్-మానసిక, జీవిత సమస్యలకు అద్భుత పరిష్కారం. Mindpower, జగదాంబ జం॥, లేపాక్షిప్రక్కన. ✆ 8885555513.

WEIGHT LOSS CENTERS

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికే సాధ్యమవుతున్న రిజల్ట్స్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫిట్‌నెస్ & మోడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

RHEUMATALOGY

HOME NEEDS

PEST CONTROL

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Hari Pestcontrol: White Ants, Cockroaches, Rats, Lizards, Spider for Old & New Buildgs, Aptmt Services ✆ 9000253382, 9010001239.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ సాయిదుర్గా జ్యోతిష్యాలయం మీ A to Z సమస్యలు మరియు స్త్రీ & పురుష వశీ 7 రోజుల్లో పరిహార శత సిద్ధి. SR షాపింగ్‌మాల్ ప్రక్కన, క్రొత్త గాజువాక సంప్రదించండి: 7702201190.

PEOPLE CARE

OLD AGE HOME

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥, డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. ✆ 9100817761/ 62

వృద్ధాప్యం పక్షవాతం సైకో మంచాన ఉన్నవారికి 24గం॥ ఆయా మెడికల్ నర్సింగ్ ఫిథెరఫి మీఇంటి వద్ద/ మీ ఈస్ట్‌పాయింట్‌కాలని భవానీఓల్డేజ్ హోమ్‌లో ✆ 8885258684.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122 / 9640751122.

REAL ESTATE

Vizagలో ఇళ్ళు/ స్థలాలు/ షాపులు కొనాలన్నా/ అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా/ తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర @ Naidu ✆ 96767 56777.

FLAT FOR SALE

2 BHK 980 SFt for 22 Lks with Car Parking Lift Generator at Chinnamusidiwada. Contact: 76609 37501, 78934 47252.

1350 Sft 3 BH E/W facing 1650 Sft 3 BHK South facing. Ready to occupy Flats at Yendada. Ph: 7893126804.

Seethammadhara ready to occupy new Flats for sale 3 & 2 BHK Flats. Call: 9246583568, 9949151119.

LAND FOR SALE

శ్రీకాకుళంనకు అతిసమీపంలో శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సం॥ సెల్: 9490132341.

PLOT FOR SALE

110Sq/Yards Land for Sale in Gajuwaka Sramika Nagar @ 25,000/- per Sq.Yard. Call: 8978005216 (Vamsi)

Plots in well Developed Gated Community Layouts with all amenities near Pendurthi & Sabbavaram. ✆ 79934 79759.

VUDA Approved Layout 200 Sq.Yds. (30 x 60) 56th Ward GVMC Nr. Lankelapalem Bridge. Genuine Parties Contact only ✆ 8074357775.

Vuda Approved Individual 240 Sq.yard Site for Sale at Rampuram Opp. Pendurthy Rly. Station Ph: 9440643040, 9133693722.

VUDA PLOTS FOR SALE
Near PENDURTHI Jn.,
And Gated Community Near Educational Universities
Bank Loan, 15 years Instalments
VENU GOPAL, Director (Marketing)
Terracon Projects
7995106813

VUDA PLOTS FOR SALE
Bank Loan
15 Years Instalments
Near SIMHACHALAM AND Main Road ATCHUTAPURAM
7995881655

వైజాగ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు దగ్గరలో NH5 ఫేసింగ్ మరియు ఆనందపురం దగ్గరలో ఉడా ప్లాట్లు EMI పద్ధతిలో బ్యాంక్ లోన్‌తో అమ్మకం. 9948988773.

విజయనగరం గంటస్థంభంకు 3 కి॥మీ॥ సమీపంలో ఉడా అప్రూవ్డ్ Plots అతి తక్కువ ధరలకే అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోన్ కలదు. సంప్రదించండి: 09666622012.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్చుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

విశాఖపరిధిలో విలేజ్‌ని ఆనుకొని కన్వర్షన్ ప్లాట్స్ చ॥గ॥ 1100/- కే రిజి.తో ఊరిని ఆనుకొని చ॥గ॥ 1900/- కే DTCP ప్లాట్ చ॥గ॥ 1499/-కే. 9618885533.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుటకు వీలుగా ఉడా ప్లాట్లు 5,20,000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోన్ సదుపాయం. 9908193607.

సబ్బవరంలో యూనివర్సిటీలకు ఆనుకుని డైరెక్ట్ రిజిస్ట్రేషన్ & ఇన్‌స్టాల్‌మెంట్‌పై ప్లాట్లు కలవు. తక్షణ బుకింగ్ కొరకు సంప్ర॥ 7386006676, 9912263344.

REPAIRS

TV REPAIR

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

మీ కలర్ TV రిపేరా? అదే రోజు అన్ని కంపెనీల TV, LCD, LED, మైక్రోఓవెన్స్, వాషింగ్‌మిషన్స్, AC, ఫ్రిజ్ రిపేరు. 1 Yr సర్వీసు వారంటీ. DK ఎలక్ట్రానిక్స్. ✆ 9640625140.

TO-LET

A Fully Furnished 2 BHK Flat with Woodwork Light/ Fans Rent: 10K & Additional Charges Maintanance, Water, Electricity, S-6, Samrat Enclave Opp: Century Club Maharanipeta Cell: 96771 97896, 70322 07470.

2BHK @ Seethammadhara & 3BHK @ Pittapuram Colony Flats for Rent Families. Tel: 9492238296/ 9440676240

3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్ ప్రతీఫ్లోర్ 1900 Sft. మొత్తం 3 ఫ్లోర్స్ 5700 Sft. (Opp.) RTC కాంప్లెక్స్, సెంట్రల్ గేట్, అనకాపల్లి. 9246677365, 8500058224.

JOBS

Wanted Sales Boys/ Girls and Dispatch Boys & Computer Operator for FMCG Products at Suryabag, VSP. ✆ 9154911112/3/4.

Require Office Assistant (Female) with SAP knowledge to work in a Medical Office Near Z.P. Junction ✆ 9393129818.

Medical Coding Medlines Provides Training with 100% Placement Guidance in just 45 days. ✆ 9866444667, 6646606. www.medlines.in

Req Customer Support Executives/ Front Office Executive (female) For A Software Company. Attend Interview On 28, 29, 30. Call: 0891-6444423. Freshers Can Also Apply.

Wanted Telecallers Female. Sales Executives Male, Work in Airtel Communications, Gajuwaka. 9908687460, 9908689587.

Wanted Office Assistants (F) 2 yrs. Exp. English must with Computer knowledge. Age 20-35 Sal: 8-12K, Neo Weigh Tech Pvt. Ltd., B.S. Layout, Ph: 6520110, 2537541, 9290000119, Walk in upto 31 August.

***Marketing Exe:** Qlf: B.Sc * Sr. Engineer- Detailing Engineering: Exp. in Preparation of Mech. Equipment Drawing & ISO Metric Pipeline Drawing Techno Aqua Tech P. Ltd. VSP Ph: 0891-2565339/ 2509291.

For online exam Centre in Chinamusidiwada Invisilators Min. Qlf: Degree. Network Engg. Test Centre Admins General Admins Officeboy Cont: 74167 66862.

Wanted for Ads & Design Company. * Web Designers-2 with 2 Years Exp. * Marketing Executives-2 * Receptionist (F) Fluency in English must. Ph: 93944 47788.

Wanted Airtel Sales Promoters. Qualification : Inter and above 4G handset must. Sal : 12,000 + Incentive. ✆ 9866000070.

Wanted Teachers Higher Classes Mathematics Springdales Public School New Gajuwaka. 9848199867.

PRO's & Receptionists (F) for a Rep. Multi Speciality Hospital Min. 2 Yrs. Exp. in Medical Field. 8179253818, 9515965454.

Wanted Senior Surveyors/ Retired Surveyors, Work place Visakhapatnam. Ph: 9440805685, 0891-2550400, Email: erbsr1991@gmail.com

Grow సంస్థవారు దివ్యాంగులకు జాబ్స్ స్కిల్స్ నందు శిక్షణ ఇచ్చి గౌరవ వేతనంతో కూడిన జాబ్స్ కల్పిస్తాం అని భరోసా ఇస్తున్నాం. Muralinagar, వైజాగ్ Ph: 9177758751.

Part/ Full Time Job Works available for details Contact: 8317678156, 7995824166.

సంపాదనే ధ్యేయంగా కృషి, పట్టుదలతో మీకు నచ్చినచోట నుండి ప్రముఖ ఇంటర్నేషనల్ కంపెనీతో పనిచేయుటకు కావలెను. నెలకు 20 వేలు-50 వేలు సంపాదన అవకాశం. ఫుల్ / పార్ట్‌టైం. ✆ 7095817777.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

BS now in Team Building M/F Spot Recruitment as managers and PA to BS. Types bhaskara sharma in youtube. Contact. Cell: 9666684295.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, టెలికాలర్స్ కలెక్షన్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. ✆ 9505855554, 8142055554.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు రికవరీ ఏజెంట్స్ టెలికాలర్స్ (F) కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ✆ 7799975697.

HYD 5 Star Hotels లో ఫిలీంస్టార్స్ ఫుడ్ సర్వీస్‌కై క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30, రూం + మీల్స్ ఫ్రీ. జీ:12000 - 14500 ✆ 7036016128.

Dentists (Exp, Freshers) required to work at Corporate Dental Hospital with its 11 Branches in Costal Andhra. Salary and free implant course. 8142381021.

విశాఖలో ప్రముఖ కంపెనీ కొరకు ఫ్రంట్ ఆఫీస్, ఆఫీస్ బాయ్స్, డెలివరీ బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్, టెలికాలర్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. 7660043273.

ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలో ఎటువంటి ఫీజులు లేకుండా పనిచేస్తూ పార్ట్‌టైం 15,000/-+ నుండి ఫుల్‌టైం 40,000/-+ వరకు సంపాదించుకునే అవకాశం. ✆ 80088 57934.

ప్రముఖ స్వీటుషాపు విశాఖపట్నంలో పనిచేయుటకు సేల్స్ Man's హెల్పర్స్, అసిస్టెంట్ స్వీటు మాస్టర్లు & ఆఫీసుబాయ్స్, క్యాషియర్స్ కావలెను. (పురుషులు మాత్రమే) Ph : 7032521815,

వైజాగ్‌సిటీలో 18 సం॥ దాటిన SC, ST అబ్బాయిలకు అన్ని కేటగిరీలకు అమ్మాయిలకు కంప్యూటర్, టైపు, ఇంగ్లీషు నేర్పి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. నో ఫీజు. 7702855999.

జీవితంలో సంపాదనే ధ్యేయంగా కృషి, పట్టుదలతో మీకు నచ్చిన చోట నుండి ప్రముఖ ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. పార్ట్ టైం / ఫుల్ టైం. ✆ 7386865167.

విశాఖపట్నం, నర్సీపట్నం, అనకాపల్లి, పాయకరావుపేటలలో 2 వీలర్, ఆటో ఫైనాన్స్ కంపెనీలో కలెక్షన్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. గోదావరి ఫైనాన్స్, ✆ 77997 78825.

ST, SC, BC నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు. 3 నెలల పాటు ఉచిత భోజనం & హాస్టల్ సదుపాయం కలదు. ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఇంగ్లీష్‌లో ట్రైనింగ్ ఇస్తూ జాబ్స్ ఇవ్వబడును. Ph: 7013642382, 9494928364.

డాటా ఎంట్రీ వర్క్స్. కంప్యూటర్ ఉన్నవారికి పార్ట్/ ఫుల్‌టైం పేజ్ టైపింగ్ వర్క్స్ కలవు. నెలకు 8K-16K సంపాదించే అవకాశం. పేజ్‌కు రూ॥ 80/-. సంప్ర॥ 8523087027.

HPCLలో కాంట్రాక్ట్ ద్వారా I.T.I. ఎలక్ట్రికల్స్, డిప్లమో: Mech, EEE, Civil, అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఫ్రంట్ ఆఫీస్, A to Z స్టాఫ్ (M/F). 8897683930.

వైజాగ్/ విజయవాడ/ గుంటూరు/ చిత్తూరు MNC కం॥లో "మెయింటినెన్"లో పనిచేయుటకు BTEK/ డిప్లమో/ ITI (ఎలక్ట్రికల్)వారు 10 బాయ్స్ కావలెను. జీ: 10వేలు. పరవాడ ఫార్మా కం॥ కొరకు B.Sc./ MSc., కెమిస్ట్రీ బాయ్స్ కావలెను. జీ: 10వేలు. రిసెప్షన్, కం॥ ఆపరేటర్స్, సెక్యూరిటి గార్డ్స్ కూడా. #శ్రీరామ్ జాబ్ కన్సల్టెన్సీ ✆ 7036702677, 8367025593.

Continued on Page No 10

ఆకట్టుకున్న కన్యాశుల్కం నాటకం



కళాకారులను సన్మానిస్తున్న మంత్రి గంటా, కన్యాశుల్కం నాటకంలోని ఓ దృశ్యం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సుప్రసిద్ధమైన కన్యాశుల్కం నాటకాన్ని ఏయూ అసెంబ్లీ మందిరంలో ఆదివారం రాత్రి ప్రదర్శించారు. నాలుగు గంటల పాటు సాగే కన్యాశుల్కం సంక్షిప్త నాటకాన్ని ఆద్యంతో ఆకట్టుకునేలా ప్రదర్శించారు. గురజాడ అప్పారావు రచించిన ఈ నాటకం ప్రదర్శన ప్రారంభించి 125 ఏళ్లు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని మొజాయిక్ లిటరరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఇచ్చారు. కళాకారులను మంత్రి గంటా శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. గురజాడ అప్పారావు గొప్ప గ్రంథాన్ని సమాజానికి అందించారన్నారు. ఇంతకాలం ఈ నాటకాన్ని ఆదరించడం గొప్ప విషయమన్నారు. మొజాయిక్ లిటరరీ అసోసియేషన్ ప్రతినిధి రామతీర్థ, బాదంగీర్ సాయి తదితరులు పాల్గొన్నారు.


ఆశ్య ఆధ్వర్యంలో యువత అవగాహన ర్యాలీ

మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలు, మద్య నియంత్రణ కోరుతూ ఆశ్య హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం బీచ్‌రోడ్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నిర్వీర్యం చేసుకోవద్దని కోరుతూ ఈ ర్యాలీని వైఎంసీఏ నుంచి కాళీమాత ఆలయం వరకు జరిపారు. ఈ ర్యాలీలో ఫౌండేషన్ ప్రతినిధులు గోపిచంద్, గౌతమ్, ప్రణయ్ కుమార్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కళాంజలిలో సరికొత్త డిజైన్లు



ఈనాడు, హైదరాబాద్

కళాంజలిలో వృషభ కలెక్షన్స్‌లో సరికొత్త డిజైన్లు వచ్చాయి. సంప్రదాయానికి ఆధునిక మేళవింపుతో రూపొందించిన కాటన్ హ్యాండ్‌ప్రింట్ వస్త్రాలు ఏ సందర్భంలోనైనా మగువలు ధరించేందుకు అనువుగా ఉన్నాయి.

ముదురు నీలం రంగు చీర.. నారింజ రంగు అంచు.. చీర అంతటా వృషభాల మోటిఫ్స్‌తో పాటూ పల్లుతో మరింత అందం వచ్చింది.

బ్లాక్ ప్రింటెడ్ డిజైనర్ నీలం రంగు సికో చీర వృషభాల మోటిఫ్స్‌తో చూడచక్కగా ఉంది.

గెస్టు ఫ్యాకల్టీలకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిలపాలెం: జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల్లో 2017-18 సంవత్సరానికి గెస్టుఫ్యాకల్టీ(అతిథి)లుగా పనిచేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.వి.ఎన్.పాత్రుడు తెలిపారు. జిల్లాలో 36 కళాశాలల్లో సుమారు 30కి పైగా వివిధ సబ్జెక్టుల్లో ఖాళీలున్నాయన్నారు. విశ్రాంత అధ్యాపకులకు మొదటిప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరికి నెలకు పదివేల రూపాయల వేతనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30తేదీ లోపల దరఖాస్తులను పిఠాపురంకాలనీలో ఉన్న జిల్లా వృత్తి విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

వైభవంగా నృసింహ హోమం

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయంలో ఆదివారం నృసింహ హోమం వైభవంగా జరిగింది. తొలుత స్వామికి సుప్రభాత సేవ ఆరాధనల అనంతరం చక్రపెరుమాళ్ స్వామి బేడా తిరువీధి ఉత్సవం నిర్వహించారు. కల్యాణ మండపంలో స్వామిని అధిష్ఠింపజేసి విశ్వక్సేన పుణ్యాహ వచనం పూజలు చేశారు. యాగశాల ప్రవేశం, నృసింహ హోమం, పూర్ణాహుతి శాస్త్రోక్తంగా జరిగింది. భక్తులకు యజ్ఞప్రసాదం అందజేశారు.

సజీవ శిల...







మనిషి భావాలు, ఊహలు పరిపరి విధాలు. వాటిని మాటల్లో చెప్పలేం. మాటలకు అందని ఈ భావాలకు చిత్రకారుడైతే తన కళాసృష్టితో చిత్రరాజానికి రూపం ఇస్తాడు. అదే శిల్పైతే శిలకు జీవం పోస్తాడు. అలాంటి శిలలు నగరంలోని టెక్‌మహీంద్ర కార్యాలయ ఆవరణలో జీవం ఉట్టిపడేలా ఉన్నాయి. బ్యాగ్ పట్టుకొని వెళుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీరు, ముగ్గురు పిల్లలతో ఏకశిలా కుటుంబం, అలల మధ్య నావ, నమస్కరిస్తున్న మహిళ.. ఇలా ప్రతీదీ చిత్రరాజమే. రాయి, ఫైబర్ వంటివి వినియోగించి వీటిని ఈ కార్యాలయంలో ప్రతిష్ఠించారు. ఉద్యోగులకు తప్ప, ఇతరులకు ప్రవేశంలేని ఈ కార్యాలయంలోకి ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వచ్చిన సందర్భంగా విచ్చేసిన చూపరులను ఇవి ఎంతగానో ఆకర్షించాయి. వీటిని టెక్ మహీంద్రా యాజమాన్యం ఇతర ప్రాంతాలనుంచి తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేసినట్లు అందులో పని చేస్తున్న ఉద్యోగులు చెబుతున్నారు.







\- న్యూస్‌టుడే, సీతంపేట

చిత్రాలు: నాయుడు, ఈనాడు

కలిపింది చవితి పందిరి...!



చవితి పందిరిలో సరదాగా





పంక్తిగా కూర్చుని ఆటలాడుతూ

ఈనాడు - విశాఖపట్నం

మనింట్లో పండుగ ఎలా చేసుకుంటాం? ఒక్కొక్కరు ఒక్కో పనిచేస్తాం. పండగొచ్చేసరికి అన్నీ సిద్ధం చేసేస్తాం. ఏదీ తక్కువ కానీయం. ఈ నేపథ్యంలో కనిపించే సందడికీ కొదవలేదు. సొంతింట్లో ఎలాంటి హడావుడి ఉంటుందో.. నగరంలోని అపార్ట్‌మెంట్‌ల్లోనూ ఇప్పుడు ఇలాంటి సందడే కనిపిస్తోంది. అంతా ఒక కుటుంబం సభ్యులు కాకపోయినా.. ఎప్పుడూ ముఖపరిచయంగానీ, పెద్దగా మాటలుగానీ లేకపోయినా.. ఇప్పుడు వినాయక చవితి నేపథ్యంలో వారంతా చేతులు కలుపుతున్నారు. బిజీ జీవితాన్ని పక్కనపెట్టి.. అందరూ ఒక కుటుంబంలా కలిసిపోయి వేడుకలు చేసుకుంటున్నారు.

ఇంట్లో కూడా అంత ఆనందంగా ఉండమేమో.. ఏమి నవ్వులు, ఏమి సరదాలు.. వారి అనురాగాలు, ఆప్యాయతలు చూసి.. వీళ్లదేదో పెద్ద ఉమ్మడి కుటుంబంలా ఉంది అని కచ్చితంగా అనుకుంటాం. చవితి పందిరి ముందు వారి పిల్లలు చేస్తున్న సందడి కూడా అంతా ఇంతా కాదు. బయటినుంచి వచ్చిన వారెవరైనా చూస్తే.. 'అబ్బ.. మేం కూడా వచ్చే ఏడు పండగను అచ్చు ఇలాగే చేసుకుంటాం' అనేంతగా అక్కడి వాతావరణం కనిపిస్తోంది. వారెవ్వరిదీ ఒక ప్రాంతం, ఒక ఊరు కాకపోయినా.. ఉద్యోగ, వ్యాపార నిమిత్తం వచ్చి అపార్ట్‌మెంటుల్లో కలుస్తున్నారు. ఈ వినాయక చవితి ఉత్సవాల్ని అనుబంధాలకు వేదికగా చేసుకుంటున్నారు. నగరంలో ఈ సంస్కృతి కనులకు ఎంతో ఆనందాన్నిస్తోందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.



అపార్ట్‌మెంట్ సభ్యులంతా కలిసి మ్యూజికల్ చైర్స్ ఆడుతూ

✦ రక్తసంబంధం లేకున్నా అన్యోన్య అనుబంధం

✦ అపార్ట్‌మెంట్లలో స్ఫూర్తినిస్తున్న వేడుకలు

ఇచ్చే స్ఫూర్తి అంతా ఇంతా కాదు..

ఒక్క వేడుక.. మొత్తం అపార్ట్‌మెంట్‌లో ఉండే 15 నుంచి 30కి పైగా కుటుంబాల్ని కలుపుతోంది. గత పండుగల అనుభవాల గురించి నగరంలోని అపార్ట్‌మెంట్ సభ్యుల్ని అడిగినప్పుడు.. 'పండుగ తీపి గుర్తులు అస్సలు చెరిగిపోవు మా మధ్య. అపార్ట్‌మెంట్ ఖాళీ చేసి బదిలీపై ఇంకో ఊరు వెళ్లినా ఈ చవితి రోజు గుర్తుపెట్టుకుని మరీ వారు ఫోన్లు చేస్తుంటారు. ఎప్పుడైనా మా ఊరొస్తే కచ్చితంగా మా ఇంటికి రావాల్సిందేనంటూ అప్యాయంగా పిలుస్తారు' అని చెబుతారు అక్కయ్యపాలెం శ్రీనివాస అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న కమిటీ సభ్యులు శ్రీరామచంద్ర. ఈ ఒక్క పండుగతో వచ్చిన స్ఫూర్తితో అపార్ట్‌మెంట్‌లో ఉన్న కుటుంబాలతో కలిసి.. ఏడాదికి కనీసం ఒకట్రెండు సార్లయినా గెట్‌టుగెదర్‌లా వేడుక చేసుకునేందుకు ఇష్టపడుతున్నారు. అలాగే ఎవరింట్లో ఏ కార్యక్రమం ఉన్నా ఇది మా ఇంట్లోదే అన్నట్లుగా.. సెల్లార్‌లో సెట్‌లు వేసి మరీ వేడుకగా చేసుకుంటున్నారు. ఇవన్నీ అపార్ట్‌మెంట్‌కు వచ్చిన కుటుంబంలో మర్చిపోకుండా చేసేవే.



అక్కయ్యపాలెంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వంటల కోసం సిద్ధం చేస్తూ..

ఇది మా ఆనందాల పండుగ



మా అపార్ట్‌మెంట్‌లో 30 కుటుంబాలు ఉంటాయి. 2008 నుంచి ఇంతే ఆనందంతో వినాయక చవితి వేడుకలు చేసుకుంటున్నాం. 3 రోజులు గెట్ టు గెదర్ పెట్టుకుంటాం. అంతా కలిసి భోజనం చేయడం, పూజలు చేయడం, ఆటలాడుకోవడం.. ఆ రోజంతా అన్ని కుటుంబాలు కలిసే ఉంటాయి. పిల్లలకు చక్కటి బహుమతులు కూడా ఇస్తున్నాం.

\- రెడ్డి దుర్గారావు, కార్యదర్శి, సంజన రెసిడెన్సీ ఫ్లాట్‌ఓనర్స్ అసోసియేషన్, ఆశీల్‌మెట్ట

బంధం బలంగా మారుతోంది..



మేం మొత్తం 22 కుటుంబాలవాళ్లం. అందరిదీ బిజీ లైఫే. లిఫ్టు దగ్గర కనిపించినా, ఎదురుగా వెళ్తున్నా పలకరించుకోనంత బిజీ. అలాంటి కుటుంబాల్ని అప్యాయంగా దగ్గరికి తీస్తే ఫలితం ఎలా ఉంటుందో ఈ పండుగ నేర్పుతోంది. వివిధ కార్యక్రమాల ద్వారా అందరినీ ఓ తాటిపైకి తెస్తున్నాం. అందరం కలిసి బలీయంగా తయారై భవిష్యత్తులో ఏ ఇబ్బంది వచ్చినా కలిసికట్టుగా పరిష్కరించుకునేందుకు వీలుగా బంధాన్ని పెంచుకున్నాం.

\- ఎన్.సూర్యచంద్రారావు, అధ్యక్షులు, శ్రీనిలయ అపార్ట్‌మెంట్స్, వాల్తేరు అప్‌ల్యాండ్స్

అందరూ సమానంగా..



అపార్ట్‌మెంట్‌లో 16 కుటుంబాలున్నాయి. ఆస్తిపాస్తులపరంగా అందరిలో హెచ్చుతగ్గులుండొచ్చు. కానీ ఈ పండక్కి మేమంతా సమానమే. వంటల దగ్గర నుంచి నిమజ్జనం దాకా అందరం కలిసి పనుల్ని పంచుకుంటాం. ఇదంతా దేవుడి పూజ ద్వారానే సాధ్యమవుతోంది.

\- బి.కె.సోమయాజులు, అధ్యక్షులు, సాగర్ రెసిడెన్సీ, టీఎస్ఎన్ కాలనీ

'నా' అన్నవారి చింతలేదు..

విశాఖ గురించి మళ్లీ ప్రత్యేకంగా చెప్పేదేముంది. ఇక్కడున్న అపార్ట్‌మెంట్లలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలవారు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారే కనిపిస్తారు. అందులోనూ యజమానులకన్నా అద్దెకున్నవారే వీటిలో ఎక్కువగా ఉన్నారు. వారి తల్లిదండ్రులు, బంధువుల్ని వదిలేసి ఉద్యోగ, వ్యాపార నిమిత్తం ఇక్కడికొచ్చి ఉంటున్నారు. 'ఉద్యోగం వల్ల ఊరెళ్లలేకపోయాను. అమ్మానాన్నల్ని మిస్సయ్యానన్న బెంగ ఉండేది. కానీ మా అపార్ట్‌మెంట్‌లో వేడుక అచ్చు మా ఇంట్లో చేసుకున్నట్లే అనిపించింది. అమ్మానాన్న సమానులైన పెద్దలు మమ్మల్ని వారి బిడ్డల్లాగా చూడటం, కలిసి పూజలో పాల్గొనడం కన్నీళ్లు తెప్పించాయి' అనంటారు మధురవాడలోని గీత ఆర్కేడ్‌లో ఉంటున్న ఐటీ ఉద్యోగి శ్యాంకుమార్. ఇలాంటి భావనతోనే ప్రతీ కుటుంబం కూడా ఉన్నట్లు అపార్ట్‌మెంట్ కమిటీలు కూడా అంటున్నాయి. పిల్లలం, పెద్దలం అందరం ఒకే ఇంటివారిలా కలిసి పండుగ చేసుకుంటున్నాం అంటున్నారు వాళ్లంతా. అసలు బంధువులు, ఇంట్లోవారు లేరన్న చింత పోయిందని ధీమాగా చెబుతున్నారు.

అందరి సమ్మతంతో ప్రణాళిక..

అపార్ట్‌మెంట్‌లో వినాయకచవితి వేడుకలంటే మాటలు. ఈ రోజుల్లో పక్కింటి వారితోనే పెద్దగా సంబంధాలు ఉండట్లేదు. అలాంటి వారందరినీ ఆనందంగా ఉంచడంతో పాటు ఒక కుటుంబసభ్యుల్లా కలిపేలా చేయాలంటే కచ్చితమైన ప్రణాళిక ఉండాలి. పైగా దీన్ని జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోయేలా చేయాలి. ఇలాంటి ప్రణాళికతోనే ముందుకెళ్లాయి నగర అపార్ట్‌మెంట్ కమిటీలు. ఎవరెవరు ఏమేం చేయాలి, ఏ ఇంటి నుంచి ఎంతేసి చందాలు రావాలి, పండుగ ఎలా జరగాలి, ఎలాంటి కార్యక్రమాలుండాలి.. ఇలా అన్నీ పలు సమీక్షల ద్వారా నిర్ణయించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. 'అందరి ప్రధాన ఉద్దేశం పూజ. ఈ నేపథ్యంలో మరింత సరదా కార్యక్రమాల్ని డిజైన్ చేసుకున్నాం. ప్రతీ రోజూ ఉదయం సాయంత్రం పూజ తప్పనిసరి. మిగిలిన సమయాల్లో ఆటలు, పాటలు, సరదాలు.. మేం పండుగ జరిపే మూడురోజులు పకడ్బందీ షెడ్యూలుతో ముందుకెళ్తున్నాం' అంటున్నారు గాజువాకలోని వెంకటేశ్వర రెసిడెన్సీలో ఉంటున్న ఎన్.అనిరుధ్. క్రికెట్, క్యారమ్స్, మ్యూజికల్ ఛైర్స్, టగ్ ఆఫ్ వార్, ఇంకా ఎన్నో సరదా ఆటలు వీరికి నేస్తాలవుతున్నాయి.

వైవిధ్య గణేషుడు



38వ వార్డు పరిధిలోని వర్మకాంప్లెక్సు సమీపంలో క్రియేటివ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 50 అడుగుల గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పర్యావరణానికి హాని కలుగని రీతిలో రూపుదిద్దుకున్న ఈ విగ్రహాన్ని పశ్చిమబంగాకు చెందిన కళాకారులు తీర్చిదిద్దారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు, మహిళలు కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. 18 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సహస్ర దీపారాధన, 5వేల పుష్పాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. జంటకాలనీవాసులు 50 అడుగుల వినాయకున్ని దర్శించుకుని పూజలు చేస్తున్నారు.

\- న్యూస్‌టుడే, మురళీనగర్

ఉక్కు బలం పెరిగింది

✦ రూ.250 కోట్ల అంచనా వ్యయంతో సింటర్ మిషన్-1 ఆధునికీకరణ

✦ దేశంలోనే తొలి విజయవంత ప్రాజెక్టుగా నమోదు



అందుబాటులోకి వచ్చిన సింటర్ మిషన్

ఉక్కునగరం, న్యూస్‌టుడే

దేశంలోనే మొట్టమొదటి సారిగా విశాఖ ఉక్కులో సింటర్ మిషన్ కాంప్లెక్స్ ఆధునికీకరణ విజయవంతంగా పూర్తయింది. రూ.250 కోట్ల అంచనా వ్యయంతో అనుకున్న సమయానికి పూర్తి చేసి ప్రారంభించి లక్ష్యం చేరుకోవడంతో సంబంధిత ఉద్యోగులు, అధికారుల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారంలో ఇనుము తయారీ ప్రక్రియలో ముడి సరుకు(సింటర్)ను బ్లాస్ట్ ఫర్నేస్‌కు అందించడానికి ఎంతో కీలకమైన విభాగం సింటర్ ప్లాంటు. కర్మాగారంలోని మెటలర్జికల్ వ్యర్థాలను పూర్తిగా సద్వినియోగం చేసేందుకు, వాతావరణంలో కాలుష్య కారకాలను తగ్గించేందుకు తోడ్పడటంతో పాటు ఉక్కు తయారీ ఖర్చును గణనీయంగా తగ్గించేందుకు ఎంతగానో తోడ్పడుతుంది. దీన్లోని సింటర్ మిషన్-I ఉక్కు అధికారులు, ఇతర దేశాల నిపుణులు, ప్రయివేటు సంస్థల సహకారంతో ఇటీవల విజయవంతంగా ఆధునికీకరించారు.

సింటర్ మిషన్-I ఆధునికీకరణ వల్ల ప్రయోజనాలు

ప్రస్తుతం ఆధునికీకరణ పూర్తి చేసుకున్న సింటర్ మిషన్-1 నవంబర్ 14న 1989లో ప్రారంభమైంది. సుమారు పాతికేళ్లు పైబడి పనిచేసిన సింటర్ మిషన్-1ను ఆధునికీకరించాలని, అప్‌గ్రేడ్ చేయాలని అధికారులు పథక రచన చేశారు. కర్మాగారంలోని మోడర్నైజేషన్ అండ్ క్యాపిటల్ రిపేర్ విభాగం సారథ్యంలో ఈ ప్రాజెక్టును మెస్సర్స్ శ్రీరామ్ ఇపిసి(చెన్నై), మెస్సర్స్ థెర్మాక్స్(పూణె), మెస్సర్స్ ఉరల్మాష్(రష్యా)నుంచి దిగుమతి చేసుకున్న యంత్రాలతో ఉక్రెయిన్‌కు చెందిన గిప్‌రోమెజ్ సాంకేతిక సహకారంతో ఈ ఆధునికీకరణ విజయవంతంగా పూర్తి చేయగలిగారు.



ఆధునికీకరణ పనులు జరుగుతున్న సింటర్ మిషన్-I ప్రదేశం



నిర్మాణంలో ఉన్న సింటర్ మిషన్

ఐరన్ ఓర్ డస్ట్(0-10ఎంఎం పరిమాణంలో ఉన్న)ను ఉక్కు కర్మాగారంలోని బ్లాస్ట్ ఫర్నేస్‌లో నేరుగా వినియోగించలేము. ఇనుప ఖనిజం తవ్వేటప్పుడు ఇది ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఈ డస్ట్‌లో ఎక్కువ శాతం ఇనుము ధాతువు ఉంటుంది. దీనిని కూడా ఉక్కు తయారీలో వినియోగించుకొనేందుకు చేసే ప్రాసెస్‌లో సింటర్‌గా మారుస్తారు.

✦ సింటర్‌ను ఐరన్‌ఓర్ డస్టు, కోక్, లైమ్‌స్టోన్, డోలమైటు, ఇసుక, మెటలర్జికల్ వ్యర్థాలు (బిల్లెట్లు, ఇతర ఇనుప ఉత్పత్తులు తయారు అయ్యేటప్పుటు వచ్చే ఇనుప వ్యర్థ స్కేలింగ్), లైమ్(సున్నం) తదితర పదార్థాలను 1000 డిగ్రీల నిర్ణీత ఉష్ణంతో వేడిచేస్తారు. అనంతరం పలు విధానాలుగా చల్లబరచి 5నుంచి 50 ఎంఎం స్థాయిలో ఉండలుగా ఉత్పత్తి చేస్తారు. దీన్ని 80శాతం వరకూ బ్లాస్ట్ ఫర్నేస్‌లో చార్జ్ చేస్తారు. ఐరన్ ఓర్ డస్ట్ ఐరన్ ఓర్‌తో పోల్చుకుంటే తక్కువ ధరకు దొరుకుతుంది. దీనిని సింటర్‌గా మార్చి వినియోగించుకోవడంతో ఉక్కు ఉత్పత్తి వ్యయం కొంత మేరకు తగ్గుతుంది. అందుకే ప్రతి ఉక్కు కర్మాగారంలో తప్పకుండా సింటర్ ప్లాంటు కీలకంగా ఉంటుంది. సింటర్ ప్లాంటులో ఫ్లక్స్ క్రషింగ్ ప్లాంటు, ఫ్యూయల్ స్టోరేజ్ ప్లాంటు, కోక్ క్రషింగ్, ఫ్లక్స్ స్క్రీనింగ్ సెక్షన్, రిసీవింగ్ బిన్స్, రా మెటీరియల్ బిన్స్, మెటీరియల్ మిక్సింగ్, డిస్ట్రిబూషన్ ప్లాంటు, బేస్ మిక్స్ యార్డు, సెకండరీ సింటర్ మిక్స్, పెల్లటైజేషన్ ప్లాంటు, సింటర్ మిషన్ బిల్డింగ్, సింటర్ కూలింగ్, ఫ్యాన్ బిల్డింగ్, స్లిమ్ డివాటర్ సంప్ హౌస్, సింటర్ స్క్రీనింగ్ ప్లాంటు, గ్యాస్, ఎయిర్ క్లీనింగ్ ప్లాంట్లు తదితర విభాగాలు ఉంటాయి.



విజయవంతంగా ఆధునికీకరణ పూర్తి చేసిన బృందం

ఆధునికీకరణలో..

- ✦ పెల్లటు వెడల్పు 4 మీటర్ల నుంచి 4.5 మీటర్లకు పెంచారు. పొడవు 100 మీటర్ల నుంచి 106 మీటర్లకు పెంచారు. ఎత్తు 500 మిల్లీ మీటర్ల నుంచి 650 మిల్లీ మీటర్లకు పెంచారు.
- ✦ సమర్థవంతమైన బర్నర్లతో కొత్త ఆధునిక పర్యావరణ నియంత్రణ నిబంధనలకు అనుగుణంగా కనీస స్థాయికి గతంలో 115 మిల్లీగ్రాము ఉండేదానిని 50మిల్లీగ్రాముకు చేర్చారు.
- ✦ సింటర్‌మిషన్‌లో ఇంధన వినియోగాన్ని 35 సార్టర్ టన్నుల నుంచి 18 టన్నులకు తగ్గించారు.
- ✦ ఉత్పత్తి గంటకు 360 టన్నుల నుంచి 460కి పెరిగింది.
- ✦ ఆధునికీకరణ అనంతరం సింటర్ మిషన్-Iను ఈ నెల 8న ప్రారంభించి విజయవంతంగా ఉత్పత్తి తీశారు.
- ✦ సింటర్ మిషన్-I నుంచి గతంలో ఏడాదికి 2.62 మిలియన్ టన్నులు ఉత్పత్తి ఉండగా ఆధునికీకరణ తరువాత 3.64 టన్నులకు చేరుకోనుంది.

ఉక్కు ఉద్యోగుల అంకిత భావం, దీక్ష పట్టుదల విశాఖ ఉన్నత శిఖరాలకు చేరుకొనేందుకు పెద్ద ఆస్తిగా నిలిచింది.

అనకాపల్లిలో అదనపు కోర్టు ప్రారంభం



అనకాపల్లిలో అదనపు కోర్టు భవనాన్ని ప్రారంభిస్తున్న సి.వి.నాగార్జునరెడ్డి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని నూతన కోర్టు సముదాయంలో 3వ అదనపు సివిల్‌జడ్జి కోర్టు, 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తి సి.వి నాగార్జునరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కోర్టుకు వచ్చిన ఆయనకు బార్‌కౌన్సిల్ సభ్యులు, న్యాయమూర్తులు స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా మంజూరైన అదనపు కోర్టు భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి, స్థానిక న్యాయమూర్తులు బి.బి. నాగేంద్రరావు, జేవీవీ సత్యనారాయణమూర్తి, ఎల్. శ్రీనివాసరావు, ఎస్. శ్రీనివాసరావు, అనకాపల్లి బార్‌కౌన్సిల్ అధ్యక్ష, కార్యదర్శులు బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అనకాపల్లి పట్టణం: అనకాపల్లిలో అదనపు కోర్టును ప్రారంభించడానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి సి. వి. నాగార్జునరెడ్డి అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తి నాగార్జునరెడ్డితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి, జిల్లాలోని పలువురు న్యాయమూర్తులు అమ్మవారిని దర్శించుకున్నవారిలో ఉన్నారు. వీరందరికీ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి సుజాత, తెదేపా నాయకులు కొణతాల వెంకట్రావు, ఆడారి జగన్నాధరావు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గోపాలపట్నంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు సింహాచలం స్టేషన్ నుంచి విజయనగరం వైపు వెళ్తుండగా కొత్తపాలెం అండర్‌పాత్‌వే బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలుకి ఎదురుగా పట్టాలపై నిల్చొన్నాడు. రైలు డ్రైవర్ హారన్ మోగించినా పట్టాలపై నుంచి తప్పుకోకపోవడంతో రైలు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న అతడిని 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఆ వ్యక్తి వివరాల కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మర్రిపాలెం జీఆర్పీఎఫ్ పోలీసులు పేర్కొన్నారు.

300 ఎకరాల స్వాధీనానికి రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) వ్యక్తమవుతోంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసేంతటి తీవ్రత లేనివిగా వీటిని గుర్తించాం. 43 కేసులపై శాఖాపరమైన విచారణ చేయాలని సిఫార్సు చేశాం. మరో 2500 ఫిర్యాదులు రెవెన్యూశాఖకు పంపాం. వీటిలో 1700 వరకూ తహసిల్దార్లు, ఆర్డీవోలకు ఇచ్చాం. శాఖాపరమైన విచారణ జరుగుతోంది. వీటిల్లో 103 కేసుల్లో నాలుగైదు క్రమశిక్షణ చర్యలు తీసుకోగలిగేవి ఉన్నాయి. మరో 200 కేసుల విచారణ నెలరోజుల వ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం.

కోర్టు దృష్టిలో పెడతాం

సర్వేఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు పాల్పడిన ట్యాంపరింగ్ కేసులకు సంబంధించిన దస్త్రాలను న్యాయస్థానం దృష్టికి తీసకెళతాం. ఇవి ఆధారాలుగా ఉపకరిస్తాయి. పూర్వకాలంలో జరిగిన ట్యాంపరింగ్ కేసులకు వీటిని ఉపయోగించారా అనే అంశాన్నికూడా పరిశీలిస్తున్నాం. గణేశ్వరరావు ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న దస్త్రాలను మూడు సంచుల్లో తీసుకొచ్చాం. వీటిలో పాత తహసిల్దార్ల సంతకాలు, పట్టాదార్ పాసుపుస్తకాలు వంటివి ఉన్నాయి. వాటిని అన్ని రికార్డుల ట్యాంపరింగ్‌నకు ఉపయోగించారనే అనుమానం కలుగుతోంది. రికార్డులను పరిశీలించే సమయంలో డాక్యుమెంట్లపై ఎవరి సంతకాలు ఉన్నాయో తెలిసిపోతుంది. ఒత్తిడితో లేక ప్రలోభాలకు లొంగి ఆ సంతకాలు చేశారా? అనే కోణంలో విచారణ చేస్తున్నాం.

మన్యంలో జలసవ్వడి

వర్షాలకు పోటెత్తుతున్న జలపాతాలు



దారాలమ్మ చెంత కొండల మీదుగా జారుతున్న జలపాతం



పొల్లూరు జలపాతం

అలిసిన మనసుకు ఆహ్లాదకరమైన ప్రకృతి హాయినిస్తుంది. మనసులో గూడు కట్టుకున్న భారమంతా ఇట్టే మటుమాయం అవుతుంది. పర్యావరణ ప్రేమికులు, ప్రకృతి రమణీయతను ఆస్వాదించే పర్యటకులు తరచూ విహారయాత్రలు చేస్తుంటారు. విశాఖ మన్యంలో ప్రకృతి అందాలకు కొదవ లేదు. సీలేరు సమీపంలోని పలు ప్రాంతాలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. పక్షులు కిలకిలలు.. సెలయేటి గలగలలు.. చుట్టూ పచ్చని గిరులు, పాల నురగల జలపాతాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీలేరు పరిసర ప్రాంతాల్లోని జలపాతాలు ఉరకలేస్తున్నాయి. దారాలమ్మ ఘాట్ రోడ్డులో దారాలమ్మ అమ్మవారి ఆలయానికి సమీపంలోని జలపాతం, సీలేరుకు సమీపంలోని ఐస్‌గెడ్డ జలపాతం, సీలేరు కాంప్లెక్స్‌లోని పొల్లూరు జలపాతం కనువిందు చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, సీలేరు

బరితెగింపు

(మొదటి పేజీ తరువాయి) తగ్గుతున్న రాత్రి గస్తీ పెనుశాపంలా మారింది. వాహనాల కొరత, సిబ్బంది లేమి, కొరవడ్డ ఆధునిక నిఘా వంటివి శాంతిభద్రతలకు సవాలుగా మారాయి. కమిషనరేట్ పరిధిలో అత్యంత కీలకమైన డీసీపీ-2 పోస్టు కూడా ఏడాదిగా ఖాళీగానే ఉండడం గమనార్హం.

నేర విభాగంలోనూ అదే పరిస్థితి

దొంగతనాల్లో నగరవాసులకు చెందిన సుమారు రూ.6 కోట్లకు పైగా నగదు, బంగారం, వెండి తదితరాలు ఏటా అపహరణకు గురవుతున్నాయి. నేర విభాగాన్ని నిపుణులైన సిబ్బందితో పరిపుష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలు మాత్రం శూన్యం. శాంతిభద్రతల విభాగాల్లో పనిచేవారికి పనిష్మెంటు కింద నేర విభాగంలో నియమిస్తుండడంతో అత్యధికులు నిరాశతో విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో చాలా కేసుల దర్యాప్తులు నత్తనడకన సాగుతున్నాయి.

8.7.2017



సతీశ్ భవానీ (దాచిన చిత్రం)

తాను ప్రేమించిన యువతి మరో యువకుడితో మాట్లాడుతుండడం అవమానంగా భావించాడు. తనతో పెళ్లికి ఒప్పుకుందని, తన కోసం చదువు కూడా మానేసిందన్న విషయాల్ని కూడా మర్చిపోయాడు. తాను నమ్మి మనసిచ్చిన వ్యక్తి పిలిచాడని గుడ్డిగా ఆ యువకుడి ఇంటికి వెళ్లిన యువతి భవానీని నగరంలోని పండావీధికి చెందిన సతీశ్ అనే యువకుడు అత్యంత కిరాతకంగా డంబెల్స్‌తో తలపై మోది, గాజు ముక్కలతో గొంతుపై పొడిచి చంపేశాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కూతురు దారుణంగా మృత్యువాత పడడంతో భవానీ కుటుంబసభ్యులు అంతులేని విషాదంలో మునిగిపోయారు.

నేరగాళ్లకు, అసాంఘికశక్తులకు అండగా మారిన సెక్షన్ 41(ఎ)?

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువచ్చిన సెక్షన్ 41(ఎ) నేరగాళ్లకు, అసాంఘిక శక్తులకు అండగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అకారణంగా పలువుర్ని జైళ్లకు పంపుతున్నారన్న ఆరోపణలతో కేంద్రం ఏడు సంవత్సరాలలోపు శిక్షపడే కేసుల్లో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇచ్చేయవచ్చని ఆదేశించింది. దీంతో కొట్లాటలు, ఘర్షణలకు దిగితే పోలీసులు అరెస్ట్ చేసి జైల్లో పెడతారన్న భయం తగ్గి, స్టేషన్‌కు తీసుకెళ్లి బెయిలిచ్చి వదిలేస్తారన్న భరోసా పెరిగిందని పోలీసు వర్గాలే చెబుతున్నాయి. నేరగాళ్లు కాకపోయినా ఒకింత దూకుడు స్వభావం ఉన్నవాళ్లు కూడా గతంలో అరెస్టుల భయంతో నిగ్రహంగా ఉండేవారు కూడా ప్రస్తుతం దాడులకు తెగబడుతున్నారు. ఆయా వివాదాలు తీవ్రరూపం దాల్చి కక్షలు, కార్పణ్యాలు, శత్రుత్వాలు, పగలు, ప్రతీకారదాడులకు దారితీసి హత్యోదంతాలు ఎక్కువ కావడానికి పరోక్షంగా కారణమవుతున్న చందంగా మారింది.

సుందర నగర హోదా శాపంగా మారిందా?

రాష్ట్ర విభజన తరువాత విశాఖ నగర ప్రాధాన్యం పెరిగింది. తరచూ ముఖ్య కార్యక్రమాలు ఇక్కడ జరుగుతుండడం, ప్రముఖులు నగరానికి వస్తుండడం నగర పోలీసు వ్యవస్థకు పెనుసవాలుగా మారింది. బందోబస్తులు, ప్రముఖుల భద్రత ఏర్పాట్లకు పోలీసు ఉన్నతాధికారులు అత్యధిక సమయం కేటాయించాల్సి వస్తోంది. కిందిస్థాయి పోలీసులదీ అదే పరిస్థితి. దీంతో పలు కేసుల దర్యాప్తులు నత్తనడకన సాగుతున్నాయి.

8.8.2017: నగర శివారులోని చంద్రంపాలెం గ్రామంలో సుందరంపల్లి సత్యం కుటుంబం ఇంటికి తాళంవేసి మేడపై నిద్రపోవడానికి వెళ్లారు. ఉదయం కిందకి దిగేసరికి ప్రధాన ద్వారం తలుపు బద్దలు కొట్టి ఉండడంతో విస్మయానికి గురయ్యారు. లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని 22తులాల బంగారు ఆభరణాలు, రూ. 65వేల నగదును దొంగలు అపహరించినట్లు తేలింది.

చట్ట ప్రకారం పోతే పోలా?

అసాంఘిక శక్తులు, నేరగాళ్ల విషయంలో పోలీసుల ధోరణి కూడా ఇటీవలి సంవత్సరాల్లో చాలా మారిపోయింది. స్టేషన్ స్థాయి అధికారులు ఏమాత్రం చట్టవిరుద్ధంగా ప్రవర్తించినా ఉన్నతాధికారులు ఉపేక్షించడం లేదు. దీంతో నగర పరిధిలోని అత్యధిక పోలీసు స్టేషన్ల ఎస్. హెచ్. ఒ. లు అన్నీ చట్టప్రకారమే తమపని చేసుకుపోతున్నారు. తీవ్రమైన కేసుల్లో నిందితుల విషయంలో కూడా మెతగ్గా వ్యవహరిస్తూ చట్టపరమైన ప్రక్రియల్ని పూర్తిచేసి చేతులు దులిపేసుకుంటున్నారు. తమ పని తాము చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు.

ఆధునిక నిఘా ఎప్పటికి అందుబాటులోకి వచ్చెనో..?

నేరాలు జరగకుండా ఉండాలంటే తప్పు చేసిన వారు పట్టుబడతామని, శిక్షలకు గురికావాల్సి వస్తుందన్న భయం ఉండాలి. అత్యాధునిక నిఘాతోనే ఇది సాధ్యం. నగరవ్యాప్తంగా 2000లకు పైగా నిఘా కెమేరాలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉన్నా అది ఎప్పటికి అందుబాటులోకి వస్తుందన్న అంశం ప్రశ్నార్థకంగా మారింది. ఆధునిక వ్యవస్థలు అందుబాటులో ఉంటే నిందితులు పట్టుబడడానికి, న్యాయస్థానాల్లో శిక్షలు పడడానికి ఆస్కారం ఉంటుంది. అలాంటి కీలకమైన వ్యవస్థ సాకారం కావడంలో జరుగుతున్న జాప్యం కూడా నగరంలోని నేరగాళ్లకు కలిసి వస్తున్నట్లవుతోంది.

విశాఖ నగరం వర్షాకాలంలోనూ ప్రజల దాహార్తి కోసం తీవ్రంగా మథనపడాల్సి వస్తోంది. నగరపాలక సంస్థలకు సొంత వనరులు లేకపోవడం.. ఎక్కడో సుదూరాన ఉన్న నదులు, రిజర్వాయర్లపై ఆధారపడటం, అవికూడా భరోసా ఇవ్వలేనంత స్థితికి జారిపోవడంతో ఇక్కడ ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ప్రతీ ఏటా ఎన్నో కష్టాలు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. ప్రతీ సంవత్సరం వేసవికి ముందు ఈ ఆందోళన మొదలయ్యేది. కానీ ఈ సంవత్సరం నడి వర్షాకాలంగా పేరు పొందిన ఆగస్టులో సైతం సరైన వర్షాలు లేక ఏ రిజర్వాయరు లోనూ ఆశించిన స్థాయిలో నీటిమట్టాలు లేవు. దీంతో ఆందోళన ఆరునెలల ముందే మొదలైంది.


నీరసిస్తున్న నీటిమట్టం



న్యూస్‌టుడే, కార్పొరేషన్

వట్టిపోతున్న వనరులు

భారీ వర్షాలు లేకుంటే నగరానికి కష్టాలే!



నీటిమట్టం పడిపోయిన ముడసర్లోవ రిజర్వాయర్

విశాఖకు ప్రధాన నీటి వనరుగా పేరొందిన ఏలేరులో ఆగస్టు నెల ముగుస్తున్నా నీటిమట్టం 70 మీటర్లు దాటలేదు. ఇంకా పంపింగ్ దశలోనే ఇది ఉండటం కాస్త ఆందోళన కలిగించే అంశమే. వచ్చే రెండు, మూడు నెలల్లో వర్షాలు కురవకపోతే నగరానికి తీవ్ర నీటి ఎద్దడి తప్పదు.

నగర అవసరాలకు కేవలం 0.5 ఎంజీడీల నీటిని రోజూ సేకరిస్తున్న ముడసర్లోవలోనూ మట్టం అడుగంటిపోతోంది. సరైన వర్షాలు లేకపోవడంతో నేటికీ ముడసర్లోవ మట్టం ఆందోళనకర స్థితిలోనే ఉంది. రిజర్వాయర్ నుంచి నీటిని సేకరించకపోయినా, భూగర్భ మట్టం స్థాయిలను రిజర్వాయర్ తెలియజేస్తుంది.

నగరానికి ప్రధాన వనరులైన తాటిపూడి, రైవాడలోనూ అనుకున్న స్థాయిలో నీటి మట్టం పెరగలేదు. దీంతో పాటు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో వర్షాలు తక్కువగా పడటంతో తాటిపూడి, రైవాడ నుంచి రైతులు అధిక మొత్తంలో నీటిని వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. ఈ ప్రభావం కచ్చితంగా నగర తాగు నీటి అవసరాలపై పడే అవకాశాలున్నాయి.


అధికారులు కేవలం భవిష్యత్తు వర్షాలపైనే ఆశలు పెట్టుకున్నా, నగరానికి వచ్చే వేసవిలో తీవ్ర నీటి కష్టాలు తప్పవనే భావన వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. నగరానికి ప్రస్తుతమున్న వనరులు తప్ప, ఇతర ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో అధికారుల్లో గుబులు మొదలైంది.



తాటిపూడి నుంచి వ్యవసాయానికి విడిచిపెడుతున్న నీరు

ప్రత్యామ్నాయాలు ఆలోచించేదెన్నడు?

విశాఖ నగరానికి తాగునీటితో పాటు, పరిశ్రమలకు అవసరమైన జలాలను వివిధ వనరుల నుంచి నగరానికి జీవీఎంసీ తరలిస్తోంది. గోదావరి, ఏలేరు, రైవాడ, తాటిపూడి, మేహాద్రిగెడ్డ, గోస్తని, ముడసర్లోవ, గంభీరం వనరుల నుంచి నీరు సేకరిస్తున్నారు. వనరులకు ప్రత్యామ్నాయంతో పాటు, నీటి తరలింపు కోసం గతంలో జీవీఎంసీ అనేక ప్రణాళికలు రూపొందించినా వాటికి ప్రభుత్వం అనుమతి లభించలేదు. దీంతో కొత్తగా నీటి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను జీవీఎంసీ అమలు చేయలేకపోయింది. జీవీఎంసీ రోజూ 75 మిలియన్ గ్యాలన్ల(ఎంజీడీ) నీటిని తరలిస్తున్నారు. వాటిలో పరిశ్రమలకు 30 ఎంజీడీలు, మిగతా 45 ఎంజీడీలను తాగునీటిగా వినియోగిస్తున్నారు. విశాఖ నగరానికి ప్రధాన వనరైన ఏలేరు రిజర్వాయర్‌లో నీటి మట్టం దారుణంగా పడిపోవడంతోపాటు, గోదావరిలో ప్రస్తుతానికి నీరున్నా, వేసవిలో ఉండకపోవచ్చు. మిగతా రిజర్వాయర్లు తాటిపూడి, రైవాడ విశాఖకు సంబంధంలేకపోయినా, వాటిలో నగరానికి కేటాయింపు ఉండటంతో ఆయా చోట్ల నుంచి జలాలను తరలిస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఆయా వనరుల్లో నీటిని వేగంగా వ్యవసాయానికి వినియోగిస్తుండటంతో నిల్వలు తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో తప్పకుండా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది.



నీటి నిల్వ తగ్గిన తాటిపూడి రిజర్వాయర్

ఈ నెలాఖరు వరకు మాత్రమే సరిపడా నీటి నిల్వలున్న ఏలేరుతో పాటు, రైవాడ, తాటిపూడి, ముడసర్లోవలో నీటి మట్టాలు ప్రమాదకరస్థాయిలోకి పడిపోతుండటంతో పాటు, వనరులున్న ప్రాంతాల్లో వర్షాలు కురవకపోవడంపై అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఏలేరు మట్టం 72.5 మీటర్ల వరకు గ్రావిటీ మీద నీరు కాల్వ ద్వారా నగరానికి వస్తుంది. అంతకంటే తగ్గితే, కచ్చితంగా పంపింగ్ ప్రక్రియను చేపట్టాల్సిందే. గత నాలుగు నెలలుగా ఏలేరు నీరు పంపింగ్ ద్వారా నగరానికి చేరుతోంది. రాబోయే రెండు నెలల్లో భారీ వర్షాలు నమోదు కాకపోతే కచ్చితంగా సమస్య తీవ్రతరం అయ్యే అవకాశాలున్నాయి.

విశాఖ నగరానికి తాగునీటిని అందించే వనరుల్లో నీటి మట్టాల వివరాలు....

రిజర్వాయర్	గరిష్ఠం	కనిష్ఠం	ప్రస్తుతం	ఎప్పటి వరకు వినియోగం
ఏలేరు	86.56	72.54	70.85	ఆగస్టు చివరి నాటికి
రైవాడ	114.00	99.00	107.80	ఆగస్టు చివరి నాటికి
మేహాద్రిగెడ్డ	61.00	44.00	47.99	సెప్టెంబరు వరకు
తాటిపూడి	297.00	251.00	277.00	డిసెంబరు
గంభీరం	126.00	107.00	00.00	----------------
గోస్తని	35.00	21.60	32.08	జనవరి-18
ముడసర్లోవ	169.00	152.00	152.30	నెలాఖరు వరకు

గమనిక: ఏలేరు, గోదావరి, రైవాడ మట్టాలు మీటర్లలోనూ, మిగిలినవన్నీ అడుగుల్లోనూ ఉంటాయి.

వర్షాలు కురుస్తాయి...

ప్రస్తుతం నీటి వనరుల్లో ఇబ్బందికర పరిస్థితులున్నాయి. వచ్చే రెండు నెలల్లో మంచి వర్షాలు పడే అవకాశాలున్నాయి. కచ్చితంగా రిజర్వాయర్లలో నీరు చేరుతుంది. నగర తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. నీటి వనరుల్లో పరిస్థితులను కమిషనర్ హరినారాయణన్‌కు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం.

–దుర్గాప్రసాద్, ప్రధాన ఇంజినీరు

– ఆనందరావు, నీటి సరఫరా పర్యవేక్షక ఇంజినీరు



ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కత్తిరిస్తున్న హోటల్ గౌరవ ఛైర్మన్ గూడపాటి వెంకటేశ్వరరావు

ఘనంగా 'వి' హోటల్ ప్రథమ వార్షికోత్సవం

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ద్వారకానగర్‌లోని మూడు నక్షత్రాల స్థాయి వసతులతో నిర్మించిన 'వి' హోటల్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం హోటల్‌లోని ఉత్సవ్ వేదికగా ఘనంగా నిర్వహించారు. అధునాతన హంగులు, వసతులు, అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన 42 గదులు, 80 సీట్ల సామర్థ్యంతో విశాలమైన రెస్టారెంట్ ఉన్న 'వి' హోటల్‌కు విశేష ఆదరణ లభిస్తోందని మేనేజింగ్ డైరెక్టర్ వినయ్ పేర్కొన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తూ.. అందరి ఆదరణతో ప్రథమ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు హోటల్ వ్యవస్థాపక గౌరవ ఛైర్మన్ గూడపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో హోటల్ సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌ఎం కప్ ఈత పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఈత కొట్టడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని రైల్వే ఏడీఆర్‌ఎం అజయ్ అరోరా అన్నారు. డీఆర్‌ఎం కప్ ఈత పోటీలను ఆదివారం ఆయన రైల్వే స్టేడియంలో గల ఈత కొలను వద్ద ప్రారంభించారు. రైల్వే క్రీడాధికారి సక్కీర్ హుస్సేన్ మాట్లాడుతూ రైల్వే వివిధ క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తుందన్నారు. అనంతరం బటర్‌ఫ్లై, ఓపెన్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్ విభాగాల్లో క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రైల్వే క్రీడా సంఘం ప్రధాన కార్యదర్శి బి.అప్పన్నరెడ్డి, యూనియన్ నాయకులు మౌళి, ఏయూ ప్రాంతీయ వ్యాయామ విభాగాధిపతి ఎన్.విజయమోహన్, జిల్లా ఈత సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శంకరరావు, మోహన్‌రామ్, రైల్వే క్రీడా సంఘం ప్రతినిధులు జె.శ్రీనివాసరావు, ఆర్.శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.



తలపడుతున్న క్రీడాకారులు

2న జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు

విశాఖ క్రీడలు : జిల్లా సబ్‌జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపికలు వచ్చే నెల 2న పోర్టు స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం కార్యదర్శి బి.రామయ్య తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే బాల, బాలికలు 1-1-2004, తరువాత పుట్టినవారై ఉండాలన్నారు. ఎంపికల్లో ఆధార్ కార్డు, వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని తెలిపారు. ఎంపికైన జట్లు త్వరలో రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో పాల్గొంటాయన్నారు.

రైల్వే స్టేషన్ డైరెక్టర్ పండా బదిలీ?

'జన్ ఆహార్' వివాదం నేపథ్యంలోనే స్థానచలనం!

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విశాఖ రైల్వేస్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండాని బదిలీ చేయడంతో పాటు.. ఆయన స్థానంలో డీఆర్‌ఎం కార్యాలయంలో పనిచేస్తోన్న మరో అధికారిని నియమించడానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అయితే దివాకర్ పండా భువనేశ్వర్‌లోని కేంద్ర కార్యాలయానికి బదిలీ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. కానీ ఆయన్ను డీఆర్‌ఎం కార్యాలయానికి బదిలీ చేసినట్లు స్టేషన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వ్యక్తిగత కారణాలతో పండా మూడు రోజులుగా సెలవులో ఉన్నారు. సోమవారం విధుల్లో చేరనున్నారని, అప్పుడే ఆయన బదిలీ విషయం అధికారికంగా ప్రకటించే అవకాశముందని భావిస్తున్నారు. పండా హయాంలో స్టేషన్‌లోని భోజనశాలల నిర్వహణలో లోటుపాట్లపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నట్లు తెలిసింది.



ఇటీవల స్టేషన్‌లో జన్‌ఆహార్ సిబ్బంది భోజన ప్యాకెట్లను తీసుకెళ్తుండగా అవి జారి పడిపోయాయి. ఆ విషయాన్ని పట్టించుకోకుండా నేలపాలైన ఆహారాన్ని తిరిగి ప్యాకెట్లలో సర్దేసిన ఘటన సామాజిక మాధ్యమాల ద్వారా జనాల్లోకి వెళ్లిపోయింది. మరోవైపు రైల్వేస్టేషన్‌లోనూ, రైళ్లలోనూ సరఫరా చేస్తోన్న భోజనం నాణ్యతపై 'ఈనాడు' పలు కథనాలు రాసింది. ఈ విషయంలో జన్ ఆహార్ నిర్వాహకులను కాపాడేందుకు పండా విశ్వప్రయత్నం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అవి ఫలించకపోవడంతో ఆయనే భువనేశ్వర్ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది.

జన్ ఆహార్ మూతతో : భోజన ప్యాకెట్ల వ్యవహారం రైల్వే అధికారుల్లో గుబులు రేపుతోంది. ఈ ఘటనలో జన్‌ఆహార్ నిర్వాహకులకు రూ.8 వేల అపరాధ రుసుము విధించి చర్యలు తీసుకున్నామని విశాఖ స్టేషన్ సిబ్బంది ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చుకున్నారు. దీంతో పాటు అది పాత వీడియోగా చిత్రీకరించడానికి విశ్వప్రయత్నాలు సాగించారు. అవి ఫలించకపోవడంతో జన్ ఆహార్ భోజనశాలను మూసివేశారు. ఈ విషయంలో అభాసుపాలైన పలువురు అధికారులు బదిలీపై వెళ్లేందులు ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది. స్టేషన్ డైరెక్టర్ స్థానం భర్తీ చేయడానికి డీఆర్‌ఎం కార్యాలయంలో ఒకరిద్దరు అధికారుల పేర్లు వినిపిస్తుండగా వారు కూడా స్టేషన్‌లో విధులు నిర్వర్తించడానికి విముఖత చూపుతున్నట్లు సమాచారం.

TENTH Mathematics

Polynomials

Lets consider the expressions that are not polynomials

i) $10\sqrt{x}+2$ ii) $5x^{1/3}+3$

iii) $4x^{-1}+\frac{1}{x^2}$ iv) $1+x^2+x^3+x^4+.....$

v) $\sqrt{-2}\,x^2+5x$

In the first three examples the powers of 'x' are not whole numbers hence these are not polynomials. In the fourth example even though the powers of the variable 'x' are whole numbers, it is the sum of infinite terms hence it is not a polynomial. Also $\sqrt{-2}\,x^2+5x$ is not a real polynomial as the coefficient of x^2 is $\sqrt{-2}$ which is not a real number.

Therefore for an expression to be called as a polynomial check for ....

i) Number of terms (must be finite)

ii) Coefficients of various powers of x (must be real numbers)

iii) Various powers of the variable x (must be whole numbers)

★ Try to write three examples for polynomials and three expressions that are not polynomials.

Degree of a polynomial

Consider $p(x)=x^2+2x+1$

The highest power of x in the polynomial p(x) is called as the degree of the polynomial. In the above example it is 2. Hence, p(x) is a polynomial of degree 2 which is called as a quadratic polynomial.

★ The polynomials of degree one are called as Linear polynomials

Ex: $2x+5$, $\sqrt{3}\,y-2$

A Polynomial in variable x is an expression containing the sum of a finite number of terms of the form ax^n for any real number 'a' and any whole number 'n'.

Examples of polynomials:

i) x^2+2x+3 ii) $\sqrt{2}\,x+5$

iii) $\frac{3}{5}x^3+\frac{2}{7}x^2+\frac{1}{3}x+4$

ప్రతిభ

Write a cubic polynomial...

★ The polynomials of degree two are called as quadratic polynomials.

Ex: $\frac{1}{5}x^2-2x+3$, $5y^2-\sqrt{2}\,y$

★ The polynomials of degree three are called as cubic polynomials

Ex: $3y^3+1$, $5p^3+\frac{1}{3}p+\sqrt{2}\,p+8$

In general a polynomial in variable x of degree n where 'n' is a natural number is given by $p(x)=a_0x^n+a_1x^{n-1}+a_2x^{n-2}+.......+a_{n-1}x+a_n$ where $a_0, a_1, a_2, ...a_n$ are real numbers and $a_0\neq 0$.

In general we write ....

★ Linear polynomial as $ax+b$ where a, b are real numbers and $a\neq 0$.

★ Quadratic polynomial as ax^2+bx+c where a, b and c are real number and $a\neq 0$.

★ Cubic polynomial as ax^3+bx^2+cx+d where a, b, c, d are real numbers and $a\neq 0$.

Observe that in the above general forms of writing Linear, Quadratic and Cubic polynomials the condition $a\neq 0$ is necessary.

Q: Why do you think in the polynomial of degree 5, $p(x)=ax^5+bx^4+cx^3+dx^2+ex+f$ the condition $a\neq 0$ is necessary?

★ If a = 0, the polynomial p (x) reduces to $p(x)=bx^4+cx^3+dx^2+ex+f$ which is a polynomial of degree 4 and not degree 5.

Hence, while writing the general form of the



Writer:
V. Padma Priya
Senior Teacher

polynomial of degree 5 i.e, $p(x)=ax^5+bx^4+cx^3+dx^2+ex+f$ it is necessary to write $a\neq 0$.

★ Try to write general form of the polynomial in x of degree 4 value of the polynomial.

★ Let p(x) be a polynomial and k be any real number then the value of p(x) at x = k is given by p(k).

Q: If $p(x)=x^2-8x+12$ find p(2) and $p\left(\frac{1}{2}\right)$

Sol: $p(x)=x^2-8x+12$

$p(2)=2^2-8\times 2+12$

$=4-16+12=0$

$p\left(\frac{1}{2}\right)=\left(\frac{1}{2}\right)^2-8\left(\frac{1}{2}\right)+12$

$=\frac{1}{4}-4+12=\frac{33}{4}$

Zeros of a polynomial

A real number 'k' is said to be the zero of the polynomial p (x) if p (k) = 0.

In the above example p (2) = 0 hence, x = 2 is the zero of the polynomial $p(x)=x^2-8x+12$.

A polynomial of degree n has atmost n zeros.

★ Linear polynomial ax+b has one zero $x=\frac{-b}{a}$

★ Quadratic polynomial has atmost 2 zeros.

Q: Write a Quadratic polynomial that has no real zeros.

Sol: Quadratic polynomials of the form ax^2+b has no real zeros.

Ex: $2x^2+5$ has no real zeros

As $x=\pm\sqrt{\frac{-5}{2}}$ are not real number.

Q: Write a Quadratic polynomial that has one zero.

Sol: A Quadartic polynomial that can be expressed as $(a+b)^2$ or $(a-b)^2$ has one zero.

Ex: x^2-4x+4 It can be written as $(x-2)^2$, has one zero, x = 2.

Ex: x^2+6x+9

It can be written as $(x+3)^2$, has one zero x = –3

★ Quadratic polynomial of the form ax^2 has one zero x = 0.

Q: Write a Quadratic polynomial with three terms that has no real zeros.

A: The Quadratic polynomial with three terms i.e, ax^2+bx+c has no real zeros if $4ac>b^2$

For ex: $2x^2+3x+5$ has no real zeroes. Here a = 2, b = 3, c = 5; $4ac=4\times 2\times 5=40>9$.

★ Try to write a polynomial of degree 8 with 5 terms.

★ Try to write a cubic polynomial with 2 terms that has one zero.

★ Try to write a quadratic polynomial with two terms that has no zero.

BANK EXAMS

Quantitative Aptitude

The area of the rectangle...

Directions (Q.1 - 5): In each of the following questions, a question is followed by information given in three statements. You have to study the question along with the statements and decide, the information given in which of the statement(s) is necessary to answer the question.

1. What is the area of a right-angled triangle?

I. The base of the triangle is X cm.

II. The height of the triangle is Y cm.

III. The hypotenuse of the triangle is 2 cm.

1) Only I & II 2) Only II

3) Only II & III 4) Any two of the three

5) None of these

2. What is the average age of the six members A, B, C, D, E & F in a family?

I. Total age of D & E is 14 years.

II. Average age of A, B, C and F is 50 years.

III. Average age of A, B, D and E is 40 years.

1) Only I & II 2) Only I & III

3) Only II & III 4) All I, II & III 5) None

3. What is the rate of interest pcpa?

I. The amount doubles itself a simple interest in 10 years.

II. The difference between the compound interest and the simple interest on an amount of Rs.15,000 in two years is Rs.150.

III. The compound interest accrued in 8 years is more than the amount (principal).

1) Only I 2) Only II 3) Only II & III

4) Only I & III 5) Only either I or II

4. What are the marks scored by Abhijit in English?

I. The marks scored by Abhijit in Maths is more than his marks in science by 20.

II. Total marks scored by Abhijit in Maths, Science and English is 198.

III. The marks scored by Abhijit in Science is more than his marks in English by 12.

1) Any two of the three 2) Only II & III

3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements

5) None of these

5. In how many days will B alone complete the work?

I. A and B together can complete the work in 8 days.

II. B and C together can complete the work in 10 days.

III. A and C together can complete the work in 12 days.

1) Only I & II 2) Only II & III 3) All I, II & III

4) The question cannot be answered even with the information in all the three statements.

5) None of these

6. The length of a rectangle is three-fifth of the side of a square. The radius of a circle is equal to side of the square. The circumference of the circle is 132 cm. What is the area of the rectangle if the breadth of the rectangle is 8 cm?

1) 112.4 sq. cm. 2) 104.2 sq. cm.

3) 100.8 sq. cm. 4) Cannot be determined



Writer:
- Dr. G.S. Giridhar
Director, RACE Institute

5) None of these

7. Five-ninth of a number is equal to twenty five percent of second number. Second number is equal to one-fourth of third number. The value of third number is 2960. What is 30 percent of first number?

1) 88.8 2) 99.9 3) 66.6

4) Cannot be determined 5) None of these

8. Smallest side of a right angled triangle is 8 cm less than the side of a square of perimeter 56 cm. Second largest side of the right angled triangle is 4 cm less than the length of rectangle of area 96 sq. cm. and breadth 8 cm. What is the largest side of the right angled triangle?

1) 20 cm 2) 12 cm 3) 10 cm

4) 15 cm 5) None of these

Key with Solutions

1-4; Are of right-angled triangle

$=\frac{1}{2}\times l\times b\times h$ and hypotenuse

$=\sqrt{b^2+h^2}$

Combining any two of the three given statements we can find the area of the triangle

2-1; From I and II we can only find the average ages of the family.

3-5; Only either I or II.

4-3; Marks obtained by Abhijit in English → E

Marks obtained by Abhijit in Science → S

Marks obtained by Abhijit in Math → M

We got the following equations

M = S + 20, M + S + E = 198, S = E + 12

We need all the three statements to solve the equations.

5-3; We need all three equations to solve the equation.

6-3; $2\pi r=132$

$\Rightarrow 2\times\frac{22}{7}\times r=132$

$\Rightarrow r=\frac{132\times 7}{2\times 22}=21c\ m$

∴ Side of square = 21 cm

∴ Length of the rectangle $=\frac{3\times 21}{5}$ cm

∴ Area of the rectangle $=\frac{3\times 21}{5}\times 8$

= 100.8 sq.cm.

7-2; Second number $=\frac{1}{4}\times 2960=740$

∴ First number $\times\frac{5}{9}=\frac{740\times 25}{100}$

⇒ First number $=\frac{740}{4}\times\frac{9}{5}=333$

∴ 30% of 333 $=\frac{333\times 30}{100}=99.9$

8-3; Side of a square $=\frac{\text{Perimeter}}{4}=\frac{56}{4}=14$ cm

∴ Smallest side of the right angled triangle = 14 – 8 = 6 cm.

Length of rectangle $=\frac{\text{Area}}{\text{Breadth}}=\frac{96}{8}=12$ cm

∴ Second side of the triangle =12 – 4 = 8 cm

∴ Hypotenuse of the right angled triangle

$=\sqrt{6^2+8^2}=\sqrt{36+64}=\sqrt{100}=10$ cm

కరెంట్ అఫైర్స్



ఇటీవల మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి హర్మన్ ప్రీత్‌కౌర్ 171 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది.

ప్రతిభ

'ఆనంద లహరి' కార్యక్రమ ఉద్దేశం...?



రచయిత

- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

1. అయోధ్యలో వివాదాస్పద ప్రాంతంలో రామమందిరం నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని 2017 ఆగస్టు 21 న ప్రకటించిన ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డ్ మండలి ఛైర్మన్ ఎవరు? (దీనికి ప్రతిగా వివాదాస్పద ప్రాంతానికి దూరంగా, ముస్లింలు అత్యధికంగా ఉండే ప్రాంతంలో 'మజీద్ ఎ అమన్' పేరుతో మసీదును నిర్మించాలని కోరారు.)

ఎ) సయ్యద్ వసీం రిజ్వీ బి) మహ్మద్ అజం ఖాన్
సి) మోహ్‌సిన్ రజా డి) బుక్కల్ నవాబ్

2. 2017 ఆగస్టు 21 నుంచి రెండు వారాలపాటు దక్షిణ కొరియా ఏ దేశంతో కలిసి 'ఉల్చి ఫ్రీడం గార్డియన్' పేరిట వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తోంది?

ఎ) చైనా బి) అమెరికా
సి) రష్యా డి) ఉత్తర కొరియా

3. ఏ రాష్ట్రంలో సంభవించిన వరదల కారణంగా అక్కడ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కజిరంగా జాతీయ పార్కులో 2017 ఆగస్టులో 346 జంతువులు మృత్యువాతపడ్డాయి?

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) బిహార్
సి) ఉత్తరాఖండ్ డి) అస్సోం

4. ఇటీవల వార్తల్లోకి వచ్చిన 'తల్ అఫర్' నగరం ఏ దేశంలో ఉంది? (ఉగ్రవాద సంస్థ 'ఇస్లామిక్ స్టేట్' నుంచి తల్ అఫర్ నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ఈ దేశ సైనిక బలగాలు 2017 ఆగస్టులో దాడులు ప్రారంభించాయి.)

ఎ) లిబియా బి) సిరియా
సి) ఇరాక్ డి) సౌదీ అరేబియా

5. 2018 ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలకు రష్యా చేస్తున్న ఏర్పాట్లను కళ్లకు కట్టేలా 'గో మారడోవియా' పేరుతో ఆకట్టుకునేలా డాక్యుమెంటరీని రూపొందించి, వార్తల్లో నిలిచిన విశాఖపట్నం యువకుడు?

ఎ) వేల్పుల సాకేత్‌బాబు బి) సాగి శ్రీహరి వర్మ
సి) అవ్వారు శ్రీనివాసరావు డి) చుక్కా రాజశేఖర్

6. ఇళ్లలో దొంగతనాలను అరికట్టడం, నేర నియంత్రణలో భాగంగా తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ విధానం (LHMS-లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) యాప్‌ను ఇటీవల ఏ రాష్ట్ర పోలీసులు అందుబాటులోకి తెచ్చారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) తెలంగాణ డి) కర్ణాటక

7. రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రామ్‌నాథ్ కోవింద్ 2017 ఆగస్టు 21 న తొలిసారిగా ఏ నగరంలో పర్యటించారు?

ఎ) లేహ్ బి) గువహటి (గౌహతి)
సి) పోఖ్రాన్ డి) అహ్మదాబాద్

8. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఏ రోజున ఘన సన్మానం జరిగింది? (ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యకు సన్మానం చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.)

ఎ) ఆగస్టు 20 బి) ఆగస్టు 21
సి) ఆగస్టు 22 డి) ఆగస్టు 23

9. ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ (ఐయూసీఆర్) - 2017 సదస్సును 2017 ఆగస్టులో ఎక్కడ నిర్వహించారు? (మూడేళ్లకోసారి జరిగే ఈ సదస్సును భారత్‌లో నిర్వహించడం ఇదే తొలిసారి. ఇది 24 వ సదస్సు.)

ఎ) విశాఖపట్నం బి) దిల్లీ
సి) హైదరాబాద్ డి) బెంగళూరు

10. అమెరికా సైనిక బలగాల కమాండర్ ఇన్‌చీఫ్ హోదాలో ఆర్లింగ్టన్‌లోని ఫోర్ట్ మయర్‌లో ఏ రోజున నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన దక్షిణాసియా విధానాన్ని ఆవిష్కరించారు?

ఎ) 2017 ఆగస్టు 20 బి) 2017 ఆగస్టు 22
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 26

11. ప్రజల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏ పేరుతో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది? (సామాజిక రుగ్మతలైన వరకట్నం, బాల్యవివాహాలు, లింగవివక్ష, మత్తుపదార్థాలు, కులవివక్ష లాంటి వాటిని రూపుమాపేందుకు దోహదపడేలా కార్యక్రమాలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని 110 పురపాలక పట్టణాలు, నగరాల్లో ప్రతీ వారాంతంలో 4 గంటలపాటు నిర్వహించనున్నారు.)

ఎ) సంతోష లహరి బి) నవ్వుల హరివిల్లు
సి) విజ్ఞాన వినోదం డి) ఆనంద లహరి

12. రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి జయంతి వేడుకలు, రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఏ రోజున హైదరాబాద్ శివారు బుద్వేల్‌లో విద్యాసంస్థలు, రెడ్డి హాస్టల్ భవన సముదాయానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?

ఎ) 2017 ఆగస్టు 22 బి) 2017 ఆగస్టు 23
సి) 2017 ఆగస్టు 24 డి) 2017 ఆగస్టు 25

13. ఐఐటీ, ఐఐఎస్‌సీల్లోని పరిశోధక (పీహెచ్‌డీ) విద్యార్థులకు ఇకనుంచి ప్రతినెలా ఎంత మొత్తంలో ఫెలోషిప్ అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది? (ప్రస్తుతం ఈ విద్యార్థులకు రూ. 25 వేలు మాత్రమే ఫెలోషిప్ అందుతోంది. అయిదేళ్లపాటు వీటిని అందజేస్తారు. వీటిని పొందే సమయంలో విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసేందుకు వీలుండదు.)

ఎ) రూ. 40 వేలు బి) రూ. 50 వేలు
సి) రూ. 60 వేలు డి) రూ. 70 వేలు

14. 2017 ఆగస్టు 19 న ఏ రాష్ట్రంలోని ఖతౌలి వద్ద పూరీ-హరిద్వార్ కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించారు? (ఒడిశాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ మధ్య 2370 కి.మీ. దూరాన్ని కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ 48 గంటల్లో పూర్తి చేస్తుంది).

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఒడిశా
సి) ఉత్తరాఖండ్ డి) పశ్చిమ్ బంగ

15. ప్రభుత్వ, ప్రయివేట్ స్థలాల్లో వేధింపులు, గృహహింస, ఈవ్‌టీజర్ల నుంచి మహిళలను రక్షించేందుకు 2017 ఆగస్టు 19 న తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హెల్ప్‌లైన్ నంబరును గుర్తించండి. (మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్ సచివాలయంలో ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. మహిళలు, బాలికల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా 'స్వరక్ష' పేరిట సదస్సులు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.)

ఎ) 161 బి) 171 సి) 181 డి) 191

16. ఏ దేశంలో కుష్ఠువ్యాధి నిర్మూలనకు కృషి చేసి, ఆ దేశ మదర్ థెరిసాగా పేరుపొందిన జర్మనీ వైద్యురాలు రూత్ ఫా 2017 ఆగస్టు 10 న మరణించారు?

ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) నేపాల్ డి) శ్రీలంక

17. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం కోసం ఎంత అటవీ భూమి మళ్లింపునకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ 2017 ఆగస్టు 17 న ఆమోద ముద్ర వేసింది?

ఎ) 10,444.89 హెక్టార్లు బి) 11,444.89 హెక్టార్లు
సి) 12,444.89 హెక్టార్లు డి) 13,444.89 హెక్టార్లు

18. 2017 ఆగస్టు 2 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించిన ద్రవ్య పరపతి విధాన సమీక్ష ప్రకారం 2017 జులై 28 నాటికి భారత విదేశీ మారక నిల్వలు ఎంత మొత్తానికి చేరాయి?

ఎ) 192.9 బిలియన్ డాలర్లు
బి) 292.9 బిలియన్ డాలర్లు
సి) 392.9 బిలియన్ డాలర్లు
డి) 492.9 బిలియన్ డాలర్లు

19. కింది అంశాల్లో సరైంది ఏది?

1) ఆవు వల్ల సమకూరే ప్రయోజనాలపై పరిశోధన చేపట్టడానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం 19 మంది సభ్యులతో శాస్త్ర సాంకేతిక మంత్రి హర్షవర్ధన్ నేతృత్వంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.
2) పంచగవ్య అని పిలిచే ఆవు పాలు, మూత్రం, పేడ, పెరుగు, నెయ్యితో వ్యవసాయం, ఆరోగ్యపరంగా, ఇతరత్రా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా రుజువు చేసే ప్రాజెక్టులను ఈ సంఘం ఎంపిక చేస్తుంది.
3) ఈ కార్యక్రమానికి ప్రభుత్వం 'సైంటిఫిక్ వాలిడేషన్ అండ్ రిసెర్చ్ ఆన్ పంచగవ్య (ఎస్‌వీఏఆర్‌వోపీ)గా నామకరణం చేసింది.
4) ఎస్‌వీఏఆర్‌వోపీకి మార్గదర్శకత్వం వహించే సంఘం కాలవ్యవధి మూడేళ్లుగా ప్రభుత్వం పేర్కొంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) పైవన్నీ

20. 'ది ఆర్గ్యుమెంటేటివ్ ఇండియన్' అనే డాక్యుమెంటరీని దర్శకుడు సుమన్ ఘోష్ ఎవరి జీవితంపై రూపొందించారు?

ఎ) ఏపీజే అబ్దుల్ కలాం బి) ప్రణబ్ ముఖర్జీ
సి) నరేంద్ర మోదీ డి) అమర్త్యసేన్

21. ఐక్య రాజ్య సమితి ఆర్థిక సామాజిక మండలి (ECOSOC) ఆధ్వర్యంలో సుస్థిరాభివృద్ధిపై 2017 జులైలో న్యూయార్క్‌లో నిర్వహించిన అత్యున్నత రాజకీయ వేదిక (హెచ్‌ఎల్‌పీఎఫ్) సమావేశంలో మన దేశం నుంచి పాల్గొన్న ఏకైక రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) కేరళ

మూగబోయిన బిగ్ బెన్



- దాదాపు రూ. 240 కోట్లతో చేపడుతున్న మరమ్మతులు, ఆధునికీకరణ పనుల కారణంగా లండన్‌లోని ప్రఖ్యాత గడియారం 'బిగ్‌బెన్' 2017 ఆగస్టు 21 న మూగబోయింది.
- వ్యవహారికంగా బిగ్‌బెన్, ది గ్రేట్ బెల్‌గా పిలుస్తున్నప్పటికీ అధికారికంగా దీన్ని ఎలిజబెత్ టవర్‌గా పేర్కొంటారు.
- 13 టన్నుల బరువుండే బిగ్‌బెన్ మళ్లీ 2021 లో మోగనుంది. బిగ్‌బెన్ రోజూ ప్రతి గంటకూ ఒక్కసారి చొప్పున మోగుతుంది. దీనిచుట్టూ ఉండే నాలుగు గంటలు ప్రతి 15 నిమిషాలకు ఒకసారి మోగుతాయి.

22. కింది అంశాల్లో సరైనవి ఏవి?

1) దేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉండే రాష్ట్రాలతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్) రూపొందించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వరుసగా మూడు, అయిదు స్థానాల్లో నిలిచాయి.
2) ఈ జాబితాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉంది.
3) దిల్లీ (2), హరియాణా (4), తమిళనాడు (6), కేరళ (7), మహారాష్ట్ర (8), కర్ణాటక (9), మధ్యప్రదేశ్ (10) తొలి 10 స్థానాల్లో నిలిచాయి.
4) 2016 జాబితాలో కూడా గుజరాత్, దిల్లీ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో, తెలంగాణ 13 వ స్థానంలో ఉన్నాయి.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) పైవన్నీ

23. కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.


1) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఆగస్టు 19 న భారతీయ ఆహార, వ్యవసాయ మండలి (ఐసీఎఫ్ఏ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్) నాయకత్వ పురస్కారానికి ఎంపికయ్యారు.
2) ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని నిపుణుల కమిటీ విధాన నాయకత్వ విభాగం కింద కేసీఆర్‌ను పురస్కారానికి ఎంపిక చేసింది.
3) సెప్టెంబరు 5 న దిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగే ప్రపంచ వ్యవసాయ నాయకత్వ శిఖరాగ్ర సదస్సులో కేసీఆర్ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన వారికి 2008 నుంచి ఈ పురస్కారాన్ని ఐసీఎఫ్ఏ అందిస్తోంది.
4) తెలంగాణలో వివిధ పథకాల ద్వారా గ్రామీణ ప్రజలు, వ్యవసాయదారుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు విశేష కృషి చేస్తున్నందుకు కేసీఆర్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండలి ఛైర్మన్ ఎంజే ఖాన్ ప్రకటించారు.

ఎ) 1, 2 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) పైవన్నీ

జవాబులు

1–ఎ	6–ఎ	11–డి	16–ఎ	21–ఎ
2–బి	7–ఎ	12–ఎ	17–సి	22–డి
3–డి	8–బి	13–డి	18–సి	23–డి.
4–సి	9–సి	14–ఎ	19–డి	
5–బి	10–బి	15–సి	20–డి	

మూడుసార్లు తలాక్ చెల్లదన్న సుప్రీంకోర్టు



- మూడుసార్లు (ట్రిపుల్) తలాక్ చెప్పి విడాకులు తీసుకునేందుకు ముస్లింలలో ఉన్న పద్ధతి చెల్లనేరదని 2017 ఆగస్టు 22 న సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చాలా కాలం నుంచి వివాదానికి, చర్చోపచర్చలకు తావిస్తున్న ఈ విధానంపై సర్వోన్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఖురాన్ మూల సూత్రాలకూ ఇది వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించింది.
- ఈ మేరకు 3-2 ఆధిక్యంతో అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 395 పేజీలతో సంచలనాత్మక తీర్పు వెలువరించింది. ఏ రకంగా చూసినా ఈ పద్ధతి సరికాదని చెబుతూ, 1400 ఏళ్లుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది.
- ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది. సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీలతో పాటు భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ అనే సంస్థ ఈ పిటిషన్లు దాఖలు చేశాయి.
- ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని, దీన్ని రద్దు చేయాల్సిందేనని జస్టిస్ కురియెన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్. నారీమన్, జస్టిస్ యు.యు. లలిత్ అభిప్రాయపడగా, ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దాన్ని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్. ఖేహర్, జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ తమ తీర్పులో అభిప్రాయపడ్డారు.

హాయ్! బుజ్జీ!!

కష్టాల్ని ఓర్చి పనిచేసినప్పుడే మనిషికి విజయం విలువ తెలుస్తుంది
– అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quarter = నాలుగో భాగం
- మలయుజం = చందనం

చిలిపి ప్రశ్న

సముద్రము మధ్యలో ఏముంటుంది?

ఒకే ప్రశ్న




ఇప్పటి రెండు రూపాయల నాణెం బరువెంతో తెలుసా?

చెప్పుకోండి చూద్దాం

పక్కనున్న పెద్ద కథనం మొత్తం చదివితే ఇక్కడి ఖాళీల్ని పూరించొచ్చు. ఏ రూపాయి ఎక్కడ తయారైందో గుర్తించి గడుల్లో రాయండి.



1 ______




2 ______

అదిఎవరు?




పైనున్న గణపతిని పోలిఉన్న దేవరు?

a 

b 

c 

ఎంతెంత గొప్పంట.. రూపాయి బిళ్లంట!



కొత్తక వింత పాతొక రోత అన్నది సామెత. అందుకే మొన్నొచ్చి తళతళ మెరిసిపోతున్న కొత్త 200 నోటును మనమంతా ఆసక్తిగా చూస్తున్నాం. అది చూసి రూపాయి బిళ్ల చిన్నబోయింది. 'ఇప్పుడిప్పుడు వచ్చిందని అంతా దాన్ని చిత్రంగా చూస్తున్నారు. మరి ఎప్పటి నుంచో ఉన్న మా నాణేల్ని మాత్రం ఎప్పుడూ పట్టించుకోరేం. అసలు పిల్లాడి చేతిలో అమ్మ ఒక్క నాణెం పెట్టిందంటే వాడి ముఖంలో ఆనందం చూడాలి. అసలదీ రూపాయి మజాకా' అంటూ దాని గొప్పలేవో తనే చెప్పడం ప్రారంభించింది.

మన దేశంలో ఐదు, పది వేల నోట్లూ ఉండేవి తెల్సా. ఎప్పుడంటే 1954–1978ల మధ్య.



గ్రాఫిక్: **పార్థు**

మా చరిత్ర ఎంతో ఘనమండీ!

- ప్రపంచంలో మొదటగా డబ్బు నాణేలు వాడిన వాళ్లలో భారతీయులూ ఒకరు. క్రీస్తు పూర్వం ఆరో శతాబ్దం నుంచీ ఇక్కడ మా గలగలున్నాయి.
- 1509-1529ల మధ్య శ్రీకృష్ణదేవరాయలు పాలనలో మా నాణేలన్నీ బంగారంతోనే తయారయ్యేవి. మౌర్యుల కాలంలో వెండి నాణేలే డబ్బులు.
- ఇప్పుడంటే మా విలువ తగ్గి పెద్ద నోట్ల వాడకం పెరిగిపోయిందిగానీ.... మీ తాతలు, ముత్తాతలూ అంతా మమ్మల్నే వాడేవాళ్లు. పైసలతోనే పళ్లూ, కూరగాయల్లాంటివీ కొనుక్కునేవాళ్లు. పైసా, రెండు, మూడు పైసల్లాంటి నాణేలు ఇప్పుడు మీలో ఎంత మందికి తెలుససలు? చూద్దామన్నా కనిపించవిప్పుడు.
- ఇప్పుడు మీరు చూస్తున్న మా నాణేలు 1950 తర్వాత తయారైనవే. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మమ్మల్ని తయారు చేయిస్తుంది.
- మేమంతా ఓ రకమైన ఉక్కు, నికెల్ లోహాలతో తయారవుతున్నాం.

మా పుట్టుక ఇక్కడేనండీ!

మేమూ, మా అన్నలూ ఎక్కడ నుంచి పుట్టుకొస్తామో తెలుసా? హైదరాబాద్, ముంబయి, కోల్‌కతా, ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాల నుంచి. అక్కడి ప్రభుత్వ తయారీ కేంద్రాల్లో తయారవుతాం.

- మేం ఎక్కడ తయారయ్యామన్న దాన్ని మీరు చిటికెలో చెప్పేయొచ్చు. నాణెంపై ఎప్పుడు తయారైందో తెలిసేలా సంవత్సరం సంఖ్య ఉంటుంది కదా. దానికి కిందవైపు చూడండి. అక్కడ గుండ్రటి చుక్క ఉంటే నోయిడా, నక్షత్రం ఉంటే హైదరాబాద్, డైమండ్ ఉంటే ముంబయి, ఏ గుర్తూ లేకపోతే కోల్‌కతాలో తయారయినట్లు అర్థమన్నమాట.

ఆశ్చర్యపోతారండీ!

- ఇంతకీ మా తయారీకి ఎంత ఖర్చవుతుందో తెలుసా? మా పెద్దన్న పది నాణెం తయారీకి ఆరు రూపాయలకు పైగా ఖర్చు పెట్టాల్సిందే.
- మా చిన్నన్న ఐదు రూపాయల నాణేన్ని చూసుంటారు. ఆ మధ్య ఓసారి దీన్ని బంగ్లాదేశ్ వాళ్లు స్మగ్లింగే చేసేసుకున్నారు. ఎందుకనుకుంటున్నారు. గడ్డం గీసుకునే బ్లేడ్‌ల తయారికి. దిట్టంగా ఉండే ఒక ఐదు బిళ్లని కరిగిస్తే ఆరు బ్లేడ్‌లు తయారవుతాయట. వాటిని రెండు రూపాయలకొకటి చొప్పున అమ్మేసేవారు. అంటే ఐదు బిళ్లని కరిగించి 12 రూపాయల విలువైన బ్లేడ్‌లను అమ్మేసేవారన్నమాట. తర్వాత ఈ విషయం మన ప్రభుత్వానికి తెలిసి వీటిని అక్రమ రవాణాని నిలిపేసిందిలేండి.

నవ్వుల జల్లులు!



టీచర్: రాముా! పులికీ, కోడికీ తేడా ఏంటో చెప్పు?
రాము: పులి క్రూర జంతువు, కోడి కూర జంతువు టీచర్!

టీచర్: ఒక భోజనం ప్లేటు 100 రూపాయలైతే రెండు భోజనాలు ఎంతవుతాయిరా?
కిట్టు: రెండు ప్లేట్లే రెండొందలవుతాయి. భోజనంతో కలిపైతే చాలానే ఎక్కువ అవుతాయేమో టీచర్!

- **తోట తిరుపతిరావు,** విశాఖపట్నం

సుడోకు

5	3				4			
		4	1					
1			9		6		8	3
9	7		3	2		6		
				4				
		3		6	9		7	2
3	5		6		7			4
					2	7		
			8				3	1

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

అపాయంలో ఉపాయం!

కథ



ఒక చెరువులో ఒకే ఒక్క మొసలి ఉండేది. దానికి అహంకారం ఎక్కువ. అది చేపలతో తానే రాజుగా ప్రకటించుకుంది. చేపలు మొసలికి భయపడి అంగీకరించి, తమను కాపాడే బాధ్యత కూడా రాజుగారిదేనని మొసలితో అన్నాయి. మొసలి అందుకు అంగీకరించింది.

ఒక రోజు ఆకాశం నుంచి వచ్చిన కొంగ నీటిపైనున్న ఒక చేపను తన్నుకుపోయింది. అప్పుడు మిగతా చేపలు మొసలిని తప్పు పట్టాయి. మొసలికి కోపం వచ్చి 'మీకు ఇష్టం లేకపోతే ఈ చెరువు విడిచి, భూమిపైకి వెళ్లిపొండి' అని అంది. చేపలు మారుమాట్లాడకుండా కుక్కిన పేనుల్లా ఉండిపోయాయి. భూమిపైకి వెళ్తే అవి బతకవు గదా!

అప్పుడు చేపల్లోని ఒక తెలివిగల చేప మొసలితోనే కొంగల పని పట్టాలనుకుంది. దాని దగ్గరకు వెళ్లి 'మొసలి మామా! నీవు మమ్మల్ని కాపాడాలి. నీవు నీటికి రాజువు. కాబట్టి మాకు కూడా నీవే రాజువు. అంటే నీవే మా దిక్కు. మాకు నీవు దేవునితో సమానం' అని అంది.

మొసలి పరమానందం చెందింది. ఆ చేపతో 'నేనేం చెయ్యాలి. ఆ కొంగపై నుంచి ఎగిరివచ్చి చేపను తన్నుకుపోయింది. నీటిలో అడుగుపెట్టనీ దాని సంగతి చెబుతా' అని అంది.

అప్పుడు మేధావి చేప 'మొసలి మామా! నీవు పైకి నీ ముఖం కొద్దిగా కనిపించేటట్లు ఉండి చేపలా నటించు, ఆ కొంగ రాగానే దాన్ని నీ నోటితో లాగు' అంటూ సలహా ఇచ్చింది.

కొద్దిసేపటికే పైన ఎగురుతూ వచ్చిన కొంగ మొసలిని చేపగా భ్రమించి, నీటిపైన కనబడి, కనబడనట్లున్న మొసలిని తన ముక్కుతో అందుకోబోయింది. అదే అదనుగా మొసలి దాన్ని నోటితో పట్టి లాగి చంపేసింది. ఇది గమనించిన మిగతా కొంగలు తుర్రుమన్నాయి. చేపలు ఆనందపడ్డాయి. తెలివిగల చేప ఉపాయంతో చేపలకు కొంగ బాధ తప్పి హాయిగా జీవించాయి.

- **సంగనబట్ల రామకిష్టయ్య**

జవాబులు: **ఒకే ప్రశ్న:** 5.62 గ్రాములు
చిలిపి ప్రశ్న: 'ముద్ర'
చెప్పుకోండి చూద్దాం: 1. నోయిడా 2. ముంబయి
అది ఎవరు: a

సుడోకు

5	3	8	2	7	4	9	1	6
6	9	4	1	8	3	5	2	7
1	2	7	9	5	6	4	8	3
9	7	5	3	2	1	6	4	8
2	6	1	7	4	8	3	5	9
4	8	3	5	6	9	1	7	2
3	5	2	6	1	7	8	9	4
8	1	9	4	3	2	7	6	5
7	4	6	8	9	5	2	3	1

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మానసిక ఒత్తిడి తగ్గడానికి సోమవారం చేయాల్సిన దానాలు? ధూమ్ర వర్ణ గణపతిని పూజిస్తే వాస్తుదోషాలు పోతాయా? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: బలరామకృష్ణులు (రాజశేఖర్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'టమేటో పలావు', మీచేతివంట 'బజ్జీమిర్చికూర', 'వంకాయపల్లీకుర్మా', జస్ట్ ఎమినిట్ 'మిరియాలగారెలు' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: నటి సితార, నటుడు రాజారవీంద్రలతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ.3:30, సా.7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా.10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా.4:00, రా.9:00)
★ ఆయుష్ (ఉ.9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ.2:30, రా.9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మాయా మోహిని (నరసింహరాజు, స్మిత), 10-00: మార్నింగ్ షో: మాయదారి మరిది (సుమన్, మహాలక్ష్మి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అల్లుడుగారు (మోహన్‌బాబు, శోభన), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: కడపరెడ్డెమ్మ (శారద), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: సతీసావిత్రి (ఏఎన్నార్, ఎస్.వరలక్ష్మి), 10-00: సెకండ్‌షో: బంగారుకాపురం (కృష్ణ, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – తమిళ్ మసాలా వడ & గుమ్మడిపండు లడ్డు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బనానా చీజ్ పొర్రిడ్జ్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – గ్రీన్ స్మూతీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అటుకుల ఉప్మా & ఆలూ చిప్స్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - కారమణి సుండల్ ఊతప్పం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – షెజ్వాన్ టోఫు పరోటా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఆపిల్ స్వీట్ బూందీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అవకాడో ఓట్స్ ఛాట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – మెక్సికన్ ఫ్రైడ్ ఫిష్ & మెక్సికన్ చికెన్ బుర్రిటో, మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్) - పైనాపిల్ రసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – యాపిల్ క్రంబుల్స్ కేక్ & స్పెషల్ ఎగ్ నూడిల్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – చిల్లి గార్లిక్ పొటాటోస్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ సలాడ్, మ.3.30: అతిథి – మీ ఇంటింటి నేస్తం, మ.5.15: స్నాక్స్ - బొబ్బర్ల కుడుములు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: సిద్ధి వినాయక ఆలయం, ఆస్టిన్ అమెరికా 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గణపతి పంచాయతన మందిరం, సాంగ్లీ, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 28-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచారామాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 గణపతి దర్శనం, 08-30 జై..జై గణేశా (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జై..జై గణేశా (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 మహాగణపతిం, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: బుజ్జిగాడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బలుపు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: జానకి వెడ్స్ శ్రీరామ్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: జేమ్స్ బాండ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: నువ్వొస్తానంటే నేనొద్దంటానా.

HBO: **ఉదయం:** 06-00 జొనా హెక్స్, 07-03 స్పై కిడ్స్2: ఐలాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్, 08-55 చార్లీ అండ్ ది చాకొలెట్ ఫ్యాక్టరీ, 10-52 ది డార్క్‌నైట్, **మధ్యాహ్నం:** 01-23 ఐరన్ మ్యాన్ 3, 3-13 డీప్ బ్లూ సీ, **సాయంత్రం:** 05-00 ది ఎకౌంటెంట్, 06-56 జాక్ ది జియంట్ స్లేయర్, **రాత్రి:** 9-00 షావిన్ సాకర్, 10-49 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2.

'ఆదిగణపతి'గా అలరించిన సంపత్ వినాయకుడు



కార్పొరేషన్, న్యూస్‌టుడే: వినాయక చవితి సందర్భంగా నగరంలోని సంపత్ వినాయగర్ ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆదిగణపతిగా రూపంలో దర్శనమిచ్చిన స్వామివారిని దీవెనలు అందుకోవడానికి భక్తులు ఉదయం నుంచి బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. విష్ణు సహస్రనామం, లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 నుంచి అన్నప్రసాద వితరణ నిర్వహించగా, 1500 మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. జ్యోతిమాధవి తెలిపారు. సాయంత్రం ఆలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురుసహస్రావధాని డాక్టర్ కదిమిళ్ల వరప్రసాద్ సుందరకాండ వైభవంపై ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు.

తెరపై ఈనాడు

అర్జున్‌రెడ్డి : కిన్నెర, మెలోడి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 (6.40, 10.10), ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (11.00, 2.30)
వివేకం : సంగం, కామేశ్వరి, విమాక్స్-3, లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3 (6.30, 9.45)
ఆనందో బ్రహ్మ: శారద, విమాక్స్-2, శ్రీకన్య, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2
వివిపి-2: శ్రీవెంకటేశ్వర, గోకుల్, పరమేశ్వరి పిక్చర్ పేలస్
ANNABELLE: CREATION: రమాదేవి (3.00)
A GENTLEMAN - SUNDAR SUSHEEL RISKY: రమాదేవి (11.00, 6.30, 10.00)
నేనే రాజు నేనే మంత్రి: జోతి, శ్రీరామ, ఊర్వశి
జయ జానకి నాయక: శరత్, విమాక్స్-1, శ్రీలక్ష్మీనరసింహస్క్రీన్-1
లై: వెంకటేశ్వర, **ఫిదా :** జగదాంబ

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 150; స్కిన్‌లెస్: 160.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 79; లైవ్: 93; డ్రెస్డ్: 137; స్కిన్‌లెస్: 153.
(కిలోకి – రూపాయలలో)

అఖిల భారత ఎల్ఐసీ క్రీడలకు ఎంపిక

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: అఖిల భారత ఎల్ఐసీ క్రీడలకు నగరానికి చెందిన ఎల్ఐసీ ఉద్యోగి డి.వి.ఎస్.వై.శర్మ ఎంపికయ్యారు. పోటీలు నవంబరు 9 నుంచి 12 వరకూ భువనేశ్వర్‌లో జరుగుతాయి. టెబుల్‌టెన్నిస్‌లో ఎల్ఐసీ నిర్వహించిన పలు టోర్నీల్లో శర్మ పతకాలు గెలుపొందారు. ఆయన ప్రస్తుతం నగరంలో గల ఎల్ఐసీ రిక్రియేషన్ క్లబ్‌కు, జిల్లా టేబుల్‌టెన్నిస్ సంఘానికి కూడా కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన ఎంపిక పట్ల విశాఖ ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజరు పి.రమేష్‌బాబు, ఉద్యోగ సంఘం నాయకులు ఎస్.రమణాచలం, కె.వి.రమణమూర్తి, బి.బి.రమేష్ తదితరులు అభినందించారు.



డి.వి.ఎస్.వై.శర్మ

'చేపల నావలన్నింటికీ ఇంధన రాయితీ ఇవ్వాలి'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సముద్రంలో చేపలవేటను సాగించే బోట్లన్నింటికీ ఇంధన రాయితీ వర్తింప చేయాలని ఆంధ్రప్రదేశ్ బోటు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు పి.సి.అప్పారావు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు లేఖ రాసినట్లు చెప్పారు. విశాఖ చేపలరేవులో ప్రస్తుతం 700పైగా బోట్లు వేటసాగిస్తున్నాయని, వీటిలో 50 శాతం బోట్లు మాత్రమే ఇంధన రాయితీ పొందుతున్నాయన్నారు. ఇంధన రాయితీ కింద ఏడాదికి రూ. 12 కోట్ల వరకూ విడుదల చేస్తున్నారని తెలిపారు. చేపల వేట సవ్యంగా సాగడం లేదని, మత్స్య పరిశ్రమ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో మిగిలిన 50 శాతం బోట్లకు ఇంధన రాయితీ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

షిర్డిసాయి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు



గో పూజ చేస్తున్న జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఆదివారం ఉదయం నగరంలో గల ఈస్ట్‌పాయింట్ కాలనీలో గల షిర్డిసాయి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోగల గోశాలను సందర్శించి పూజలు చేశారు. న్యాయమూర్తి వెంట జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు, కోశాధికారి బలగ సత్యం, సీనియర్ న్యాయవాది శిష్ట్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో మధురానగర్ విద్యార్థుల ప్రతిభ

సీతంపేట, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా ఓపెన్ మెన్ అండ్ విమెన్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించి తమ ప్రతిభ చూపారు. ఈనెల 20న కృష్ణా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు విజయవాడలో జరిగాయి. పోటీల్లో పదోతరగతి విద్యార్థిని ఎం.డి.రిఫత్‌ఆరా బంగారు పథకం సాధించించారు. ఆమె నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వసతిగృహంలో శిక్షణ పొందారు. తొమ్మిదో తరగతి విద్యార్థి ఎం.డి. లియాక్వత్ ఆలీ 48-50 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించారు. ఎనిమిదో తరగతి విద్యార్థిని ఎం.డి. సానియా నిఖత్ 40-42 కిలోల విభాగంలో వెండి పతకం గెలుచుకున్నారు. ఈమె కూడా శాయ్‌లో శిక్షణ పొందారు. తమ పాఠశాల విద్యార్థులు బాక్సింగ్‌లో జాతీయ స్థాయికి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు వై.కృష్ణ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులతో పాటుగా ఉపాధ్యాయులు ఎ.సూర్యనారాయణ, నాగలక్ష్మి తదితరులు అభినందించారు.



పతకాలు, ప్రశంసాపత్రాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నగరంలో ఈనాడు

★ ఉదయం 10.30 గంటలకు జగదాంబ కూడలిలోని సీఐటీయూ కార్యాలయంలో 'లైంగిక వేధింపులు' అనే అంశంపై కేవీపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ★ 11.30 గంటలకు నక్కవానిపాలెంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 11వ ఆవిర్భావ దినోత్సవం★ పార్కు హోటల్‌లో వోల్వో కాసా వాక్‌కు సంబంధించి టిక్కెట్ల ఆవిష్కరణ ★ సాయంత్రం 4 గంటలకు గ్రీన్‌పార్కు హోటల్ ఎదురుగా విద్యుత్తుశాఖ ఎస్ఈ కార్యాలయంలో ఒప్పంద కార్మికుల సమ్మె నోటీసు అందజేత ★ 5.30 గంటలకు జడ్జికోర్టు ఎదురుగా సీఎంఆర్ మాల్ ప్రాంగణంలో దుర్వా గణపతి ప్రతిమ వద్ద యద్దనపూడి అయ్యన్నపంతులు పూజలు

తిరుమలదర్శిని

వసతి: రూ.500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 26 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.100:** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 26 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ. 50:** ఖాళీలు లేవు, శ్రీనివాసం **(రూ. 200):** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 26 వరకు(అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **దర్శనం: రూ. 50:** ఖాళీలు లేవు, **రూ.300 (శీఘ్ర దర్శనం):** సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీలున్నాయి. **నోట్: దర్శన, వసతి వివరాలు :** . ఆగస్టు 30 నుంచి డిసెంబరు 26 వరకు గల సమాచారం మాత్రమే **కల్యాణ మండపం:** తితిదే కల్యాణ మండపం సెప్టెంబరు 10 వరకు ఖాళీలున్నాయి. **ప్రతీ మంగళవారం సెలవు** **ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం:** 2550265
వెబ్‌సైట్: ttdsevaonline.com

ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలంటూ అవగాహన





అవగాహనతోనే ప్రయాణం... అందరికీ ఆనందం...



ఆగండి.. చూడండి.. తెలుసుకోండి

రహదారి ప్రమాదాలపై వినూత్న ప్రచారం

రహదారి ప్రమాదాలపై ఆదివారం సాయంత్రం బీచ్‌రోడ్డులో వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. 100 మందికి పైగా విద్యార్థులు, పోలీస్ అధికారులు, సామాజిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'మానిక్వీన్ ఛాలెంజ్' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీపీ ఫకీరప్ప, ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ రవిశంకర్ తదితరులు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. అతివేగం, అధికలోడు, ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణం చేయటం, నిబంధనల అతిక్రమణ, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్‌లో సెల్ఫీలు తదితర అనర్థాలతో కూడిన ఛాయాచిత్రాలను ప్రదర్శించారు. ప్రమాద దృశ్యాలను స్థానువుల (ఫ్రీజ్) స్లో మోషన్ పద్ధతిలో ప్రయాణికులకు కళ్లకు కట్టినట్లు వినూత్న రీతిలో ప్రదర్శించారు. కార్యక్రమాన్ని కెన్ ఫౌండేషన్, జూమ్‌కార్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి.

– బీచ్‌రోడ్డు (ఏయూ ప్రాంగణం)



మత్తువదిలేద్దాం...



ఇదేమన్నా పుష్పకవిమానమా...



రహదారి ప్రమాదాల నివారణపై బీచ్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న డీసీపీ ఫకీరప్ప



ముగ్గురితో వెళ్తే ముకుతాడే...

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ, సాగర్‌నగర్ తదితర బీచ్‌ల్లో వినాయక నిమజ్జనాల సందర్భంగా జీవీఎంసీ అధికారులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నీటి సమస్యలు తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందుబాటులో ఉంచారు. అదనంగా 48 ఎల్‌ఈడీ లైట్ల సౌకర్యం కల్పించారు. మెరైన్ టవర్ చుట్టూ విద్యుద్దీపాలను అమర్చారు. బీచ్‌ల్లో విధులు నిర్వర్తిస్తున్న 10 మంది కమ్యూనిటీ గార్డ్‌లతో పాటు అదనంగా పలువురు గజఈతగాళ్లను తాత్కాలికంగా నియమించారు. బీచ్‌గస్తీ సిబ్బందితో పాటు ఆరిలోవ, పీఎంపాలెం పోలీసులు తీర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టిసారించేలా చర్యలు తీసుకున్నారు. ఉత్సవ నిర్వాహకులు గణేష్‌ప్రతిమలను నిమజ్జనం చేయడానికి పోలీసుల సాయంతోనే తీరం వరకు వెళ్లేలా ఆంక్షలు విధించారు. తీరానికి ఎదురుగా ఆమడ దూరంలోనే కర్రలతో బారికేడ్లు ఏర్పాటుచేశారు. నిమజ్జనాలు ముగిసేవరకు ఈ సదుపాయాలు అమల్లో ఉంటాయని జీవీఎంసీ జోన్-1 జడ్సీ పి.ఎం.సత్యవేణి పేర్కొన్నారు.

భీమునిపట్నం : వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం భీమిలి గోస్తనీ తీరంలో జీవీఎంసీ, పోలీస్ యంత్రాంగాలు ఏర్పాట్లు చేశాయి. భీమిలి పరిసర ప్రాంతాలతోపాటు పొరుగునున్న విజయనగరం జిల్లా చీపురుపల్లి, గరివిడి, భోగాపురం, విజయనగరం, గంట్యాడ ప్రాంతాల నుంచి వందలాది విగ్రహాలను తీసుకొచ్చి ఇక్కడ నిమజ్జనం చేస్తారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీవీఎంసీ అధికారులు బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. గజ ఈతగాళ్ల సాయంతో విగ్రహాలను కెరటాల మధ్యకు తీసుకెళ్లి నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు ముగిసే వరకు ఒక ఎస్.ఐ. ఆధ్వర్యంలో ఆరుగురు పోలీసు సిబ్బంది ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఉండేలా ఏర్పాటు చేసినట్లు భీమిలి సి.ఐ. బాలసూర్యారావు తెలిపారు.



భీమిలి తీరంలో బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

విశాఖకు ప్రొబేషనరీ డీటీలు వస్తున్నారు

ఇప్పుడు 8 మంది, తర్వాత మరో 15 మంది వచ్చే అవకాశం

న్యూస్‌టుడే, వన్‌టౌన్ : అప్పుడెప్పుడో నియమితులు కావాల్సిన ప్రొబెషనరీ డిప్యూటీ తహసిల్దార్లు(ప్రొ-డీటీ) స్థాయి అధికారులు మరో 8మంది రెవెన్యూ శాఖలో చేరేందుకు సిద్ధమయ్యారు. 1999లో వీరంతా ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికయ్యారు. అప్పట్లో కొన్ని అనివార్య కారణాల వల్ల వీరికి ఏపీపీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వలేకపోయింది. దీంతో వీరంతా ఇతర శాఖల్లో పనిచేస్తున్నారు. అప్పట్లో ఒకేసారి 108 మంది ఎంపికైనా వీరెవరికీ ప్రొ-డీటీలుగా ఉద్యోగాలు ఇవ్వలేదు. దీంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 108 మంది ప్రొ-డీటీలకు జోన్లు కేటాయిస్తూ ఏపీపీఎస్సీ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడమే కాకుండా విశాఖ జిల్లాకు 8 మంది ప్రొ-డీటీలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

జిల్లాకు కేటాయించింది వీరినే... : ప్రస్తుతం జిల్లాకు కేటాయించిన ప్రొ-డీటీల్లో జె.వి.ఎస్.ఎస్. రామ్మోహనరావు, బి.చిన్నికృష్ణ, ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, బి.శ్రీధర్, ఎం.సత్యపద్మ, ఎ.మాధవి, భానురెడ్డి, వై.నాగజ్యోతి ఉన్నారు. ప్రొబేషనరీ కాలం ఏడాది ఉంటుంది. అది పూర్తయ్యాక వీరికి పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. 1999 నుంచి సీనియారిటీ ఇవ్వాల్సి ఉన్నందున వీరంతా ముందుకెళ్లనున్నారు. వీరితో పాటు ఇటీవల ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలను నిర్వహించింది. మరో రెండు నెలల్లో ఈ ఎంపికలు కూడా పూర్తికానున్నాయి. ఈ నోటిఫికేషన్ ద్వారా మరో 15 మంది ప్రొ-డీటీలు జిల్లాకు రానున్నారు. ఒకేసారి 23 మంది వస్తుండడంతో ప్రస్తుతం రెవెన్యూ శాఖలో డీటీలు చేస్తోన్న ఉద్యోగులకు తదుపరి పదోన్నతులు రావడం మరింత ఆలస్యం అయ్యే అవకాశముంది. పదోన్నతుల్లో 70 శాతం ఉద్యోగులకు, 30 శాతం నేరుగా నియమితులైన వారికి కేటాయిస్తున్నప్పటికీ ప్రొ-డీటీల వల్ల పదోన్నతులు ఆలస్యమవుతాయని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడో 1999లో ఎంపికైన వారికి సీనియారిటీని సైతం పరిగణనలోకి తీసుకొని ఉద్యోగులు ఇవ్వడం వల్ల వారు నేరుగా తహసిల్దార్లగా నియమితులయ్యే అవకాశాలున్నాయి. దీంతో చాలాఏళ్ల నుంచి పదోన్నతుల కోసం ఎదురుచూస్తోన్న తాము మరింత కాలం ఆగాల్సి వస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో 130 మంది డీటీలు, 58 మంది తహసిల్దార్లు ఉన్నారు. కొత్తగా ప్రొ-డీటీలుగా చేరుతున్న వారికి 1999 నుంచి సీనియారిటీ ఇవ్వడం వల్ల మిగతా డీటీల కన్నా వీరు ముందుకెళ్లనున్నారు. తహసిల్దారు ఖాళీలు రాగానే వీరికి తొలుత పదోన్నతులు రానున్నాయి. కొత్తగా మరో 15 మంది రానుండడంతో మరింత ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతుందని వీరు కలవరం చెందుతున్నారు.

నృత్యాభినయం

మధురవాడ శిల్పారామం (జాతర) కళావేదికపై ఆదివారం సాయంత్రం చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రేక్షకులను ఆద్యంతం అలరించాయి. సాగర్‌నగర్ ప్రాంతానికి చెందిన అరుణ డాన్స్ అకాడమీ చిన్నారులు వారి హావభావాలతో నర్తించిన తీరు సభికులను ఆకట్టుకుంది. ఈ నృత్యాలకు అరుణ దర్శకత్వం వహించగా పరిపాలనాధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

–న్యూస్‌టుడే, కొమ్మాది

